కరీంనగర్ వార్త

శుక్రవారం 11, నవంబర్ 2022 | 16 పేజీలు

## ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి

2లో...

## అధికారులపై రాజకీయ వత్తిళ్లు

- ఆధిపత్య పోరుతో అధికారుల అవస్థలు
- రాజకీయ వత్తిళ్లతో సతమతం
- ప్రజాప్రతినిధుల మాట వినకపోతే అంతే
- చెప్పింది వినడమా సెలవుపై వెళ్లడమా
- సందిగ్ధంలో పలు శాఖల అధికారులు
- జిల్లాలో కుంటుపడుతున్న అభివృద్ధి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలో అనేక సంక్షే పథాకాలు ప్రవేశ పెట్టి అయా పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేరాలని సిఎం కేసిఆర్ సూచించారు. కానీ జగిత్యాల జిల్లాలో మాత్రం అధికారులకు ప్రజాప్రతినిధుల మధ్య సమవ్వయ లోపం, రాజకీయ వత్తిడిలతో అధికారులు సెలవుపై వెళ్లడానికి సిద్ధపడుతుండడంతో జిల్లాలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. జగిత్యాల జిల్లాలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రధాన పార్టీల నాయకులు ఆయా ప్రాంతాలలో వారి వారి ప్రాబల్యం తగ్గకుండా ఒకరికంటే ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. మూడు ప్రాధాన పార్టీల నాయకులు త్వరలో అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్, స్థానిక సంస్థలు తదితర ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని ఇప్పటినుండే పావులు కదుపుతున్నారు.





2లో...

## నిజ నిజాలు తేల్చాల్సింది దర్యాప్తు సంస్థలే

- దర్యాప్తు సంస్థలకు పూర్తి సహకారం అందిస్తాం
- నిరాధరణ ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి
- మంత్రి గంగుల కమలాకర్

2లో..



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** నిజ నిజాలు నిగ్గు తెల్చాల్సింది దార్యాప్తు సంస్థలే అని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లోని మంత్రి నివాసంలో బుధవారం ఈడి, ఐటి సంయుక్తంగా చేసిన సోదాలపై మంత్రి గంగుల కమలాకర్ గురువారం కరీంనగర్‌లో స్పందించారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దర్యాప్తు సంపూర్ణంగా పూర్తి చేయాలని, నిజా నిజాలు వెంటనే నిగ్గు తెల్చాల్సిన భాద్యత దర్యాప్తు సంస్థలదే అని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలు ఈడి, ఐటికి పూర్తి సహా కారం అందిస్తామని పేర్కొన్నారు. విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు ఈడి అధికారులకు సోదాలు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వీడియో కాల్ చేసి ఇంటి తాళాలు తీయమని చెప్పింది తానే అని వెల్లడించారు.



16వ పేజీలో...

## కాళేశ్వరం ప్యాకేజీ-9 పనులు త్వరగా పూర్తి చేయాలి

- డే అండ్ నైట్ పనులు చేయాలి
- పనుల్లో వేగం పెంచాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు, కాంట్రాక్టర్‌లు అందుబాటులో ఉండాలి
- ఎప్పటికప్పుడు పనులను సమీక్షస్తా
- మల్కపేట రిజర్వాయర్, టన్నెల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్యాకేజీ-9 పనుల్లో మరింతా వేగం పెంచి డిసెంబర్ నెలాఖరు కల్లా పనులు పూర్తి చేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులు, కాంట్రాక్టర్లను అదేశించారు.

## సింగరేణిలో ఎన్నికల కసరత్తు

- ఓటమి భయంలో కాంగ్రెస్, భాజాపా - మునుగోడు గెలుపు జోష్‌లో టిబిజికెఎస్




2లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు సంఘాల ఎన్నికలకు టిఆర్ఎస్ - టిబిజికెఎస్ కసరత్తులు చేస్తుండగా, ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, భాజాపా పార్టీలు ఓటమి భయం పట్టుకుందనిపిస్తుంది. గత వారం రోజుల క్రితం జరిగిన మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల ఫలితాలలో విజయం సాధించిన టిఆర్ఎస్ టిబిజికెఎస్ జోష్‌లో ఉండగా డిపాజిట్ కొల్పోయిన కాంగ్రెస్ పార్టీ పది వేలపై చిలుకు మెజారిటీ ఇచ్చిన భాజాపా పార్టీలు ఓటమి భయంలో ఉన్నట్లు కనిపిస్తుంది.

# నిజ నిజాలు తేల్చాల్సింది దర్యాప్తు సంస్థలే

**మొదటి పేజీ తరువాయి...**

ఇంట్లోని ప్రతి లాకర్‌ని ఒపెన్ చేసి చూడమని చెప్పినట్లు తెలిపారు. శ్వేత గ్రానైట్ అన్ని కార్యాలయాలు, ఇళ్ళలో సోదాలు జరిగినట్లు తెలిపారు. ఐటి, ఈడి సోదాల్లో ఎంత క్యాష్ దొరికిందో, ఏమేం స్వాధినం చేసుకున్నారో వారే చెప్పాలన్నారు. మైనింగ్ రాయల్టికి సంబంధించిన అంశాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయన్నారు. బయట దేశాల నుండి డబ్బులు హవాలా తెచ్చామా లేదా అనే విషయాన్ని ఈడి, డబ్బులు అక్రమంగా నిల్వ ఉంచామో లేదో అనే వివరాలు ఐటి అధికారులు చూసుకుంటారని పేర్కొన్నారు. ఎటువంటి అక్రమ లావాదేవిలు సంస్థల్లో జరగలేదని వెల్లడించారు. గతంలోను చాలాసార్లు, చాలా మంది, ఈడి, ఐటిలకు కంప్లైంట్ చేస్తే కూడా సహకరించినట్లు పేర్కొన్నారు. పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ అనుమతులతో వ్యాపారం చేస్తున్న వారిపై నిరాదరణ ఆరోపణలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమయంలో దగ్గరుండి దర్యాప్తుకు సహకరించాలనే ఉద్దేశ్యంతో విదేశీ పర్యటన మధ్యలోనే ముగించుకొని వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. బిజెపి నాయకులు నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. విచారణ కోసం హైదరాబాద్ రావాలని, పిలిచారని కొందరు చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు విచారణ కోసం ఎక్కడికి పిలిచిన వెళ్ళేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. దర్యాప్తు సంస్థల



అధికారులకు అందుబాటులో ఉండి దర్యాప్తుకు సహకరించాలనే ఉద్దేశ్యంతో విదేశీ పర్యటన మధ్యలోనే ముగించుకొని వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. బిజెపి నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. విచారణ కోసం హైదరాబాద్ రావాలని పిలిచారని కొందరు చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు విచారణ కోసం ఎక్కడికి పిలిచిన వెళ్ళేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. దర్యాప్తు సంస్థల అధికారులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సమాచారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే వెంటనే విదేశీ పర్యటన ముగించుకొని కరీంనగర్‌కి వచ్చినట్లు తెలిపారు.

# సింగరేణిలో ఎన్నికల కసరత్తు

**మొదటి పేజీ తరువాయి...**

ఎట్టి పనరిస్థితుల్లోనూ మునుగోడులో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేసిన భాజాపా పార్టీ ఫలితాలు చూశాక తీవ్రమైన నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించి ఉన్న మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, కొమురం భీం ఆసిఫాబాద్ ఆరు జిల్లాలోని నాలుగు పార్లమెంట్, 12 అసెంబ్లీ నియోజక వర్గాలలో ప్రత్యేక్షంగా, పరోక్షంగా ప్రభావం




చూపుతుంది. సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న సింగరేణి ఎన్నికలను ఈజోష్‌లోనే నిర్వహించాలని టిఆర్ఎస్-టిబిజికెఎస్ అదినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. అదీగాకుండా సింగరేణిలో టిబిజికెఎస్‌తో ప్రభావం కలిగిన ఎఐటియుసి, సిఐటియు లాంటి ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల పొత్తు పెట్టుకుంటే గెలుపు సునాయాసంగా విజయం సాధించవచ్చని ఈ నాయకత్వం భావిస్తున్నట్లు పలువురు అంఛనా వేస్తున్నారు. ఇక ఈ సమయంలో ఎన్నికలను జరిపిస్తే ప్రభావం ఉండే కాంగ్రెస్ పార్టీ సైతం ప్రస్తుతం చితికిల పడనుందని, మునుగోడు ఉప ఎన్నికలలో కనీసం డిపాజిట్ కూడా సాధించుకోని ఈ సమయంలో కాస్త ప్రభావం చూపించే ఐఎన్‌టియుసి కూడా తీవ్రమైన నిరాసక్తతతో ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ మరింత పట్టు సాధించ వచ్చని టిఆర్ఎస్ పార్టీ వర్గాలు అంఛనాలు వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాలంల టిఆర్ఎస్‌ను కాదని ఏ పార్టీ ముందుకు పోయేపరిస్థితిలో లేవని, బలమైన శక్తి టిఆర్ఎస్ పార్టీ అనిసంకేతాలు ఇవ్వడానికి టిఆర్ఎస్ సిద్ధమవుతుంది.

# అధికారులపై రాజకీయ వత్తిళ్లు

**మొదటి పేజీ తరువాయి...**

మూడు ప్రాధాన పార్టీల నాయకులు త్వరలో అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్, స్థానిక సంస్థలు తదితర ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని ఇప్పటినుండే పావులు కదుపుతున్నారు. అంతేకాకుండా ఎన్నిలు ఎవైన గతంలో కంటే ఇప్పటి ఎన్నికలు ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగానే వార్డు మెంబర్ నుండి మోదలు కోని ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధి వరకు పావులు కదుపుతు ఓటర్ల మెప్పు పొందడానికి తహతహ లాడుతున్నారు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే ఇప్పటినుండే ఎన్నికలు వచ్చినట్లే పోటీలు పడుతూ నియోజక వర్గాలలో, పట్టణాలలో, గ్రామాలలో ఏ చిన్న శుభాకార్యమైన, ఎవరైన మృతి చెందిన, అనారోగ్యంగా ఉన్న, మంచికి చెడుకు పోటిలు పడుతూ పార్టీలకు అతీతంగా ఒకరి కంటే ఒకరు మందుగా దూసుపోతూ ఓటర్లను అకట్టుకుని మచ్చిక చేసుకోనే ఎవరి ప్రయాత్నాలలో వారు ముందంజలో ఉన్నారు. అంతేకాకుండా జిల్లాలో అభివృద్ధి పనులు, నిర్మాణాలు, రోడ్ల నిర్మాణాలు, అలస్యమై, నాన్యత పాటించక పోయిన, పనులు నిలిచిపోయిన సంబందిత అధికారులకు పిర్యాదులు చేయడం అయా పనులు ప్రారంభం అయ్యేదాక కృషి చేసి ప్రజలతో మెప్పు పొందుతున్నారు. అలాగే గతంలో ఉన్న పర్టీలు, ప్రజాప్రతినిధలు, నాయకులు అభివృద్ధి చేయలేదని విమర్శలు చేయడం ప్రజల మెప్పుకోసం ఒకరిపై ఒకరు చేప్పు కోవడానకి కుస్తీలు పడుతున్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలలో కొందరు ప్రజాప్రతినిధిలు, నాయకులు అనర్హులకు అందజేస్తున్నట్లు, అంతేకాకుండా అర్‌డిఓ, తహాశీల్దారు తదితర కార్యాలయాల్లో, భూ సంబంధించిన, ధృపత్రాలు తదితర అనేక పనులు, నూతనంగా ఏర్పాటైన జనని ప్రభుత్వ హస్పిటల్, మాతశిశు కేంద్రం, మెడికల్ కళాశాలలో నూతన ఉద్యోగాల నియమాకాలు, టెండర్లు, తదితర అనేక పనులు అధికార పార్టీ ప్రజాప్రతినిదులు కనుసన్నల్లలోనే నడుస్తున్నట్లు వారు చెప్పిందే అధికారులు విని పనులు, ఉద్యోగా నియమాకాలు చేస్తున్నారని పలువురు అరోపిస్తున్నారు. ఇట్టి విషయమై సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి విషం చేప్పినప్పటికి ప్రజాప్రతినిదుల ఓత్తిళ్లతో అధికారలు ఎమి చేయాలో తెలియక సతమత మవుతున్నారు. అంతే కాకుండా కోన్ని శాఖల అధికారులు అయా ప్రజాప్రతి నిదుల నుండి వచ్చే ఓత్తిడిలను తట్టుకోలేక వారు చెప్పింది చేస్తే ఎక్కడైన ఇరుక్కపోయి ఉద్యోగానకి ఇబ్బంది వస్తుందేమోనని, చేయక పోతే మాట పడాల్సి వస్తుందేమోనని, లేదా బదిలి తప్పదని సతమత పడుతున్నాట్లు సమాచారం. కొందరు ప్రజాప్రతినిదులు మేము చెప్పిన పని చేయకపోతే పైనుండి ఓత్తిడి తేస్తామని ఘటుగానే దబాయిస్తున్నట్లు పలువురు అరోపిస్తున్నారు. ఇక



పట్టణంలోని జగిత్యాల మున్సిపాల్టికి కమీషనర్లు వచ్చి రాగానే సమస్యల వలయంలోకి దించి అయా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మున్సిపల్‌లోని ప్రతి పనిలో ఓత్తిడి చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఓక సంవత్సరంలో నే అనేక మంది కమీషనర్లు మారుతున్న విషయం తేలిసిందే. అంతేకాకుండా కోద్ది రోజుల క్రితమే వచ్చిన మున్సిపల్ కమీషనర్ కొన్ని పైల్స్‌పై సంతకాలు పెట్టగా, రాంబజార్ లోని ఓ భవణ నిర్మాణం విషయంలో అనుమతులు ఇవ్వాలేదు. దీంతో అ భవణ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు ఓత్తిడి తెవడంతో చేసేది లేక సేలవు పై వెల్లడానికి ప్రయత్నించి మల్లి మనసు మార్చుకున్నట్లు పలువురు గుసగుస లాడుతున్నారు. ఏది ఎమైనప్పటికి ప్రదాన పార్టీల ప్రజాప్రతినిదులు, నాయకులు వారి వారి స్వలాబం కోరకు అధికారులను తప్పుడు పనులు చేయడానికి ఓత్తిడి తెవడం సరికాదని పలువు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందాలన్న, అభివృద్ధిపనులు త్వరతగతిన జరుగాలన్నా, అధికారులపై ప్రజాప్రతినిదుల ఓత్తిల్లు, అదిపత్య పోరు తగ్గాలని, అధికారులను తప్పుడు పనులు చేయడానికి ప్రజాప్రతినిదులు ప్రోత్సహించ వద్దని, అధికారులు, ప్రజాప్రతినిధలు సమన్వయంతో ఉంటే ప్రభుత్వ సంక్షే పథకాలు ప్రజల దరి చేడమే కాకుండా, అభివృద్ధి పనులు త్వరగా పూర్తిఅయి జిల్లా ఎంతగానో అభివృద్ధి చెంది ముందంజలో ఉంటుందని పలువురు కోరుతున్నారు.

# ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**మొదటి పేజీ తరువాయి...**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రధాన మంత్రి పర్యటనకు చేస్తున్న ఏర్పాట్లపై గురువారం రామగుండంలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ రామగుండం పోలీస్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డిసిపి సిహెచ్.రూపేష్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ నవంబర్ 12న జిల్లాలో ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని, ఇతర జిల్లాల నుంచి 5 ఎస్పీలు, 5 అదనపు ఎస్పీలు, 25 డి ఎస్పీలు, 2వేల మంది పోలీసులు పాల్గొంటారని, మొత్తం 2500 పోలీసు సిబ్బందితో ప్రధానికి కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రధాన మంత్రి భద్రత సిబ్బంది సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు.

# కోనరావుపేటలో వెలుగు చూసిన నకిలీ నోట్ల కలకలం

**- లక్ష ఒరిజినల్ నోట్లు కొట్టు... మూడు లక్షల నకిలీ నోట్లు పట్టు**

**- బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**కోనరావుపేట ప్రభాతవార్త:** లక్ష ఒరిజనల్ నోట్లు ఇస్తే తిరిగి మూడు లక్షల నకిలీ నోట్లు ఇస్తామని అశ సూపి ఇద్దరు యువకుల వద్ద లక్షలు కాజేసిన వైనం కోనరావుపేట మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది.పెట్టిన పెట్టుబడికి మూడవంతుల లాభం వస్తుందని అత్యాశకు పోయిన ఇద్దరు యువకులు మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎస్ఐ రమాకాంత్ వెల్లడించిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి.కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన తోట రాజు,మలకపేటకు చెందిన అరె శ్రీనివాస్ అనే వ్యక్తులు,నిమ్మపల్లి గ్రామానికి చెందిన డప్పులు శ్రీకాంత్, ఎగ్లాసుపుర్ చెందిన డప్పుల దినేష్‌లను నమ్మించి తమ వద్ద ఇండియన్ కరెన్సికి పోలిన కరెన్సి ఉన్నవని,అవి అన్ని చోట్ల చెల్లుబాటు అవుతాయని నమ్మబలికారు.ఒక లక్ష రూపాయలు ఒరిజినల్ నోట్లు ఇస్తే దానికి రెట్టింపుగా మూడు లక్షలు నకిలీ కరెన్సీ నోట్లు ఇస్తామని నమ్మించి వారి వద్ద నుండి రెండు సార్లు 2లక్షల రుపాయలు తీసుకున్నారు.కాని ఎటువంటి నోట్లు ఇవ్వకుండా పలుమార్లు తిప్పించుకోవడంతో మోసపోయామని ఇద్దరు యువకులు గ్రహించారు.తోట రాజు,అరె శ్రీనివాస్ తమకు మోసం చేశారని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.కాగా నకిలీ నోట్లు కలకలం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## పలు గ్రామాల్లో జెడ్పిసీఈవో పర్యటన

**టేకుమట్ల, నవంబర్ 10, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి పెద్దంపల్లి గ్రామాలలోని క్రీడా ప్రాంగణం పల్లె ప్రకృతి వనాలు రోడ్డు కిరివైపులా మొక్కల పెంపకం పనులను జిల్లా పరిషత్ సీఈవో నఘువర్ధన్ పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ భవనం పైన నిర్మిస్తున్న మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని 15వ ఆర్థిక సంఘం నిధులచే చేపట్టపడుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాంలోని అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ తరగతిగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి ఎంపిడివో అనిత ఎంపిఓ సురేష్, ఏపివో మాధవి, ఈసీ రాము, టెక్నికల్ అసిస్టెంట్లు మహేందర్ వినీల పంచాయితీ కార్యదర్శులు శారద సురేష్ కార్యాలయ సిబ్బంది సీనియర్, అసిస్టెంట్లు మహేందర్ వీనిల పంచాయితీ కార్యదర్శులు శారద సురేష్, కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, జూనియర్ అసిస్టెంట్లు అమరేందర్ రెడ్డి రామ్మూర్తి టైపిస్ట్ ప్రబాకర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గోన్నారు.

## కట్టమైసమ్మ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

సిరిసిల్ల, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల కట్టమైసమ్మ 22వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ నెల 13 ఆదివారం నాడు కట్టమైసమ్మ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బోనాలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## అక్రమ పీడీఎస్ బియనయం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని బాలానగర్‌లో అక్రమంగా పీడీఎస్ బియానయన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. గురువారం సాయంత్రం 5.30 ని.లకు బాలానగర్‌లో టాటా ఏసీ ట్రాలీ వాహనంలో కొమరి సాయి అనే వ్యక్తి పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

## నేడు ఇందుర్తి విద్యుత్ ఉపకేంద్రంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)

చిగురుమామిడి, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యలపై చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రంలో శుక్రవారం రోజున ఉదయం 10గంటల నుండి, మద్యాహ్నం ఒంటి గంట వరకు ఆపరేషన్ సబ్ డివిజన్ నుస్తులాపూర్ విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో నుస్తులాపూర్, ఇందుర్తి, చిగురుమామిడి, గన్నేరువరం మండలాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటుచేస్తున్నట్లు ఇందుర్తి ఏఈ లక్కిరెడ్డి రాజిరెడ్డి గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ పరిష్కార వేదిక కార్యక్రమానికి పి సత్యనారాయణ చైర్ పర్సన్ (సీజీఆర్ఎఫ్ వరంగల్), కే తిరుమల్ రావు, మెంబర్ (టెక్నికల్) సీజీఆర్ఎఫ్ వరంగల్, ఆర్ చరణ్‌దాస్, మెంబర్ (ఫైనాన్స్) సీజీఆర్ఎఫ్ వరంగల్, యన్ నరేంధర్, ఇండిపెండెంట్‌మెంబర్, సీజీఆర్ఎఫ్, టీఎస్ ఎన్‌పీడీసీఎల్ వరంగల్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఏఈ తెలిపారు. సకాలంలో కార్యక్రమానికి హాజరై, సమస్యలను నివృత్తి చేసుకొని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు.

## అనధికార బస్సు సీజ్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల డిపోల పరిధిలో అనధికారికంగా ఆర్టీసీ ఆదాయానికి గండికొడుతూ ప్రతి రోజు పామూరు వరకు ప్రయాణీకులను తీసుకువెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సుపై ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు అందుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు కమ్మర్‌పల్లి గండి హన్మాన్ ఆలయం వద్ద జగిత్యాల రవాణా శాఖ అధికారులు రంజిత్ , వెంకటరమణ, వంశీధర్‌లు ఓ ట్రావెల్స్‌ను ఆర్మూర్ నుండి జగిత్యాల వెళ్తుండగా పట్టుకున్నారు. ప్రయాణీకుల వద్ద టికెట్లు ఉండడం చూసి బస్సును సీజ్ చేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ, ఆర్టీసీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### ఆర్డీవో కార్యాలయం ముందు బిసి నేతల ధర్నా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు బిసి విద్యార్థి యవజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన ముసిపట్ల లక్ష్మీనారాయణ,జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజాల రమేష్ మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని మెస్ చార్జీలు పెంచాలని,పలు సమస్యల పరిష్కారం కొరకై ఉద్యమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్,యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తిరుపురం రాంచందర్,జిల్లా ఉపాధ్యాక్షులు గుంటి గంగారాం,కోరుట్ల నియోజకవర్గ నాయకులు బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికరి గోపికృష్ణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనిపెల్లి రాజేంద్రప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బొటానికల్ గార్డెన్ సందర్శించిన గాయంత్రి విద్యార్థులు

పెద్దపల్లి, నవంబర్10, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లాలోని గాయంత్రి విద్యానికేతన్ విద్యార్థులు గురువారం ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా పట్టణంలోని చింతల కాలనిలో గల ప్రకృతి ప్రేమికులు అతీత్-యాస్మీన్ దంపతుల ఇంటిని సందర్శించారు. వివరాల్లోకి వెళ్ళితే పెద్దపల్లి పట్టణంలో గల గాయంత్రి విద్యానికేతన్ విద్యార్థులకు విద్యాలో భాగంగా ఫీల్డ్ ట్రిప్ ప్రోగ్రామ్ నిర్వహించగా పట్టణంలోని ప్రకృతి ప్రేమికులైన అతీత్-యాస్మీన్ దంపతుల ఇంటిలో పెంచుతున్న 4వేలపై వివిధ మొక్కలను పర్శిలించారు. అనంతరం విద్యార్థులకు మొక్కల పెంపకం వల్ల కలిగేవివిధ పర్యవరణ పరిరక్షణకు సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోరి ఈ దంపతులు చేస్తున్న వివిధ మొక్కల పెంపకం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ ఫీల్డ్ ట్రిప్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంలున్నారు.

## కోతుల దాడిలో వ్యక్తి సింగరేణి కార్మికునికి గాయాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీరామకాలనిలో గురువారం కోతుల దాడిచేసి సింగరేణి కార్మికున్ని తీవ్రంగా గాయపర్చాయి. శ్రీరామకాలనిలో నివాసం ఉంటున్న పర్శ బక్కయ్య తన బందువుల ఇంటి ఆవరణలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా మూకుమ్మడిగా కోతులు పైనపడి దాడిచేయటంతో ఆయన గాయపడ్డాడు. వెంటనే అక్కడున్నవారు అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. వార్డులోని కోతులను అదుపు చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో రసాభాసా...!

### - ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయరా..??
### - రోడ్లు డ్యామేజ్ అయిన పట్టించుకోరా..??
### - గత సమావేశపు హామీలు అమలు ఎక్కడ.....??
### - అధికారులను నిలదీసిన ప్రజా ప్రతినిధులు

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డె మమత అధ్యక్షతన నిర్వహించగా సర్వసభ్య సమావేశం రసాభాసాగా జరిగింది. ఇసుక మాఫియా యధేచ్ఛగా జీరో, ఓవర్ లోడ్, ఇల్లీగల్ దందా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని, రోడ్లు మొత్తం ధ్వంసం అయి గ్రామాల్లోకి పాఠశాల బస్సులు పోవడానికి వెళ్ళకుండా అయిందని, బిపి ట్యాబ్లెట్స్‌కు బదులు షుగర్ ట్యాబ్లెట్స్ ఇవ్వడమేంటని సంబంధిత అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి దొడ్డే మమత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుక క్వారీల నుండి వందలాది లారీలతో ఇష్టం ఉన్నట్లు అక్రమంగా జీరో దందా నడుస్తున్నదని లారీకి 50వేలు, ట్రాక్టర్‌కు 10వేలు అధికారులు తీసుకుంటున్నారని శంభునిపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆరోపించారు. చెక్ పోస్ట్ ధర్మారంలో పెట్టడం వలన ఇల్లీగల్ లారీలు అన్ని బిజిగిరి షరీఫ్ నుండి వెళ్తున్నాయని బిజిగిరి సర్పంచ్ రాచపల్లి సదయ్య అన్నారు. మాచినపల్లిలో గల నాలుగు సంవత్సరాల నుండి బ్రిడ్జీ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చినప్పటికిని ఇప్పటికి ఎందుకు పనులు ప్రారంభించలేదని డిఈ సర్పంచ్ కల్పన నిలదీశారు. నగరం గ్రామానికి డ్రైనేజీ నిర్మాణం కొరకు కాంట్రాక్ట్ తీసుకుని సంవత్సరం దాటుతున్న ఇప్పటి వరకు ఎందుకు పనులు ప్రారంభించలేదని, లేదంటే కాంట్రాక్ట్ రద్దు చేయాలని వైస్ ఎంపిపి తిరుపతి రావు అన్నారు. గత సమావేశపు తీర్మానాలు ఇచ్చిన హామీలలో ఒక్క పని కూడా జరగలేదని సంతకం పెట్టడం కొరకు బొమ్మల్లాగా వచ్చి కూర్చుండడం కొరకు మాత్రమే సమావేశానికి రావాలా అని సర్పంచ్ వెంకట రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనా తనుగుల డిపిని ఎందుకు నిర్మించడం లేదని నీటి పారుదల శాఖ అధికారిని తనుగుల సింగిల్ విండో అధ్యక్షులు పోలసాని రాజేశ్వర్ రావు నిలదీశారు. వావిలాల గ్రామ పిహెచ్‌సి సెంటర్‌లో వైద్య శాఖ సిబ్బంది డుమ్మా కొడుతున్నా మీరేం చేస్తున్నారని అలాగే సమయపాలన కూడా పాటించడం లేదని దీంతో పేషంట్లు ఇబ్బంది పడుతున్నారని వైద్యాధికారిని జడ్‌పిటిసి శ్రీరామ్ శ్యాం ప్రశ్నించారు. వావిలాల పిహెచ్‌సి సెంటర్‌లో బిపి ట్యాబ్లెట్స్‌కు బదులు షుగర్ ట్యాబ్లెట్స్ ఇవ్వడం వలన వరంగల్ ఆసుపత్రిలో ఆడ్మిట్ కావాల్సి వచ్చిందని, ఇదేంటి అని వైద్య సిబ్బందిని ప్రశ్నించగా రెండు ట్యాబ్లెట్స్ ఒకే విధంగా ఉండడం వల్ల ఇవ్వడం జరిగిందని చెప్పడం ఎంత వరకు సమంజసం అని వైస్ ఎంపిపి తిరుపతి రావు వైద్యాధికారి పై మండిపడ్డారు. మన ఊరు మన బడిలో భాగంగా వావిలాల పాఠశాలకు 19 లక్షలు మంజూరు కాగా పాఠశాలలో పాత ఫ్యాన్లు పెడుతున్నారని ఎంపిటిసి మర్రి మల్లేశం ఎంఈవో నిలదీశారు. 100 గ్రాముల రైస్ విద్యార్థులకు ఎలా సరిపోతుందని నాగంపేట సర్పంచ్ చందుపట్ల స్వాతి అన్నారు. ఆన్ డ్యూటిలో కరీంనగర్‌కు వెళ్తున్నానని వావిలాల పాఠశాలకు వెళ్ళకుండా హెచ్‌ఎం ఏం చేస్తున్నాడని ఎందుకు పాఠశాలలలని సందర్శిచడం లేదని జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం విధ్యాధికారి ప్రశ్నించారు. మడిపల్లి హైస్కూల్‌లో బాత్‌రూంలు సరిగా లేక ఆడపిల్లలు సైతం బయటకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎంపిటిసి వసుంధర అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, వైస్ ఎంపిపి తిరుపతి రావు, ఎంపిడివో సతీష్ రావు, డిప్యూటి తహశీల్ధార్ సమ్మయ్య, సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు ప్రభుత్వం అండగా ఉండాలి

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదానాలు

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ అన్నారు. కోరుట్ల పట్టణంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్న కార్పొరేట్ జ్యువెల్లరీ షాప్‌కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే దీక్షలు 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమె ్మల్యే, చైర్మెన్, మున్సిపల్ పాలక వర్గ సభ్యులంతా స్వర్ణకారులకు అండగా ఉంటూ తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ రిలే దీక్షకు సీపీఐ, ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. అనంతరం ఎమె ్మల్యే 70వ జన్మదినాన్ని పురస్క రించుకొని ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, 25మంది సంఘ సభ్యులు రక్తదానం చేశారు. సంఘ కార్యదరి ్శ బెజ్జారపు చందు, వ్యాపార సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి రమేష్, యువజన సంగ అధ్యక్షుడు కరుణాకర్, కార్యదర్శి రాజు, నాయకులు ఉదయ్, నరేష్, చక్రపాణి, సాగర్, ఆనంద్, లవణ్, నాగరాజు, శ్యాం సుందర్, రాంప్రసాద్, రామస్వామి, అశోక్, నరేష్, నరేందర్, మారుతి, వీరేందర్

## పూర్వ విద్యార్థులు అత్మీయ సమ్మేళనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని గూమ్లాపూర్ గ్రామంలోని వెంకటేశ్వరస్వామి అలయ



ప్రాంగణంలో 1992 93 సంవత్సరానికి చెందిన మోహన్‌రావుపేట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు అత్మీయ సమ్మేలనం జరుపు కున్నారు. ఈ సందర్భంగా అటపాటలతో పాత జ్ఞాపకాలను నెమ రేసు కున్నారు. ఈకార్యక్రమంలో రాజశేఖర్, శ్రీధర్, శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్, ముజాయిద్, అంజయ్య, పరమేశ్వర్, పూర్వ విద్యార్థులు పాల్గోన్నారు.

## అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా మంద మకరంద్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయనను కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ముందస్తు వ్యాధి నిరోధక టి.డి టీకాలు

ప్రభాతవార్త, గంగాధర



ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు ముందస్తు వ్యాధి నిరోధక టికాలు వేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది జాఖీర్ తెలిపారు. గంగాధర మండలం లక్ష్మిదేవిపల్లి నరేంద్ర విద్యాలయం హైస్కూల్‌లో విద్యార్థులకు టి.డి. టీకాలు ఎఎన్ఎం పుష్పలీలా ఆద్వర్యంలో వేశారు. పిల్లలకు ఆరోగ్యపరమైన రక్షణ కల్పించేందకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలలో బాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు టీకాలు వేస్తున్నామని అన్నారు. పాఠశాలలోని 40 మందికి వేశారు. ముందస్తు టీకాల వల్ల పిల్లలకు ధనుర్వాతం, కంఠసర్ప వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్‌రెడ్డి, ఆశావర్కర్లు ఎ. ప్రమీల, ఎం. మంజుల ఉన్నారు.

**పిల్లలు బోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుగాలి**

విద్యార్థులు పాఠశాలలో అన్నం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కొవాలని ఎఎన్ఎం పుష్పలీలా సూచించారు. బోజన సమయంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరిశభ్రత పాటించడం ద్వారా వ్యాధులు ప్రభలకుండా ఉంటాయని అన్నారు.

## జూనియర్ ఇంజనీర్‌ను సన్మానించిన గౌతం

రామగిరి, నవంబర్10, ప్రభాతవార్త



ఇటీవలే జూనియర్ ఇంజనీరుగా ప్రమోషన్ పొందిన రేవంతుల శ్రీనివాస్‌ను ఆర్జీ3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో శాలువాలతో నాయకులు గురువారం సన్మానించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2లోని రేవంతుల శ్రీనివాస్‌కు ఇటీవలే యాజమాన్యం జూనియర్ ఇంజనీరుగా ప్రమోషన్ కల్పించింది. ఈ క్రమంలో ఆయనను ఆర్జీ3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో నాయకులు కల్లేపల్లి లక్ష్మయ్య, రవిశంకర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్, రవీందర్, తదతరులు కలిసి శాలువాలతో, పాటు పూల బోకెలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా గౌతం మాట్లాడుతూ తన విధులను అకింత భావంతో నిర్వహిస్తూ మరిన్ని ప్రమోషన్లు పొందాలని అంకాక్షించారు.

## ప్రభుత్వ ఆస్పత్రికి బెడ్స్ అందజేత

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని వడ్డెలింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆస ్పత్రిలో గ్రామస్థుల వినతి మేరకు రూ. 50వేల విలువ గల బెడ్స్‌ను జగిత్యాల భారతీయ జనతా పార్టీ నాయకులు ఎడ్మాల శైలేందర్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 22గ్రామాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయడం మంచిదైనప్పటికీ మౌళిక సదుపాయాలు లేమి ఉందని తెలుసుకున్న వెంటనే నాలుగు మంచాలను అందజేశామన్నారు. ప్రభుత్వ సేవా వ్యవస్థలను వినియోగించుకోవడంలో ఎంత అవశ్యకత ఉన్నదో, వాటి అవసరాలను తెలుసుకొని తీర్చడ ం వల్ల ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అన్నవేని వేణు, సర్పంచ్ పాలకుర్తి రవి, కార్యదర్శి కవిత, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, నాయకులు సాయిరాజ్, పట్టణాధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, ఎంపీటీసీ ఆకుల మహేష్, సామల్ల సతీష్, సంజీవ్, ప్రదీప్, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రభాతవార్త, గంగాధర.



గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామంలో సర్పంచ్ పంజాల లక్ష్మి ఆద్వ ర్యంలో ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని టిఆర్ఎస్ మండ లాధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు గురువారం ప్రారం భించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ దళారులకు ధాన్యం అమ్మకూడదని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని సూచిందచారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాండ్ల మహేష్, విడిసి చైర్మన్ పంజాల ఆంజనేయులు గ్రామ రైతుసంఘం అధ్యక్షులు పంజాల తిరుపతి, వార్డు సభ్యులు పంజాల రజిత మహేష్, సిరికొండ శ్రీలత మధు రైతులు పాల్గొన్నారు.

## వేజ్‌బోర్డు జాప్యంపై నల్ల బ్యాడ్జిలతో నిరసనలు

రామగిరి, నవంబర్10, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలోని కార్మికుల హక్కుల, వేజ్‌బోర్డు జాప్యం, బొగ్గుబ్లాక్‌ల ప్రైయివేట్ పరంను వెనక్కు తీసుకోవాలని తదితర కేంద్ర పరిధిలోని సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్జీ3 ఏరియాలోని కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసనలు తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1, 2 ఏఎల్‌పి గనుల్లో పనిచేసే కార్మికులకు ఏరియాలోని ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో కార్మికులకు నల్లబ్యాడ్జిల ధరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మికుల అనేక సమస్యలు కేంద్రం పరిధిలో ఉన్నవని, అందులో ప్రథమంగా వేజ్‌బోర్డు జాప్యం, బొగ్గుబ్లాక్‌ల ప్రైయివేట్ పరంను వెనక్కు తీసుకోవాలన్నారు. 12న శనివారం రామగుండంలోని (ఆర్ఎఫ్‌సీఎల్) ఎరువుల కార్మగారం కంపెనీ ప్రారంభంకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడికి కార్మికులు హక్కుల సాధనకు చేస్తున్న ఈ నిరసనల వేడి తలగాలని, ఈ నల్లబ్యాడ్జిలతో నిరసనల కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియా ఏఐటీయూసీ నాయకులు ఎంఆర్సి రెడ్డి, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్, రవి కుమార్, ఎన్‌వి రాజు, సాంబశివరెడ్డి, డిటి రావు, మల్లేష్, ఓదేలు, గంగాధర్, తదితరులున్నారు.

## బొగ్గు నాణ్యతలో రాజీపడద్దు

**-జీయం టీవీ రావు**

రామగిరి, నవంబర్10, ప్రభాతవార్త



బొగ్గు న్యాణతలో రాజీ పడవద్దని ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యలయంలో నాణ్యత వారోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నాణ్యత వారోత్స వాలకు సంబంధించిన నాణ్యత వారోత్స వాల చిహ్నాం జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో చేరుకోవడంతో పాటు నిరంతరంగా చేస్తున్న బొగ్గు ఉత్పత్తిలో నాణ్యత విషయంలో రాజీపడవద్దన్నారు. అదే విధంంగా వినియోగదారుడు కొరిన నాణ్యమైన బొగ్గును అందంచడంలో జాప్యం చేయ్యకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఏరియా ఇంజనీరు పి. ఎలీషా, ఆర్జీ3, ఏపిఎల ఎస్‌ఓటూ జీయంలు గుంజపడిగే రఘుపతి, భైద్య, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ, ఏజీయం ఫైనాన్స్ శ్రీనివాసులు, డివైపిఎం కావూరి మారుతి, తదితరులున్నారు.

## కృష్ణవేణిలో వరల్డ్ సైన్స్‌డే వేడుకలు

రాయికల్, ప్రభాతవార్త




మండలంలో కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వరల్డ్ సైన్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన వస్తువులు తయారు చేసి, వాటి విలువ, నిజజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతిరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-దళారులను నమ్మిమోసపోవద్దు**
**-కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి**
**-జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ**



కోనరావుపేట,ప్రభాతవార్త

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఆహ్మద్ హుస్సేన్ పల్లిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌ను ఇస్తున్న కేసీఆర్ ప్రభుత్వం దేశానికే ఆదర్శమన్నారు. రైతులకు పంట సాగుకు పెట్టుబడి కింద రైతు బంధు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని రైతు బీమా పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్ధతు ధర పొందాలన్నారు. గ్రేడ్ ఏ రకానికి రూ.2060 ధర, సాధారణ రకం రూ.2040లు ధర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దళారులను నమ్మి పోస పోవద్దనీ, రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దీనిలో రైతులు ఆధైర్యపడోద్దన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నేరుగా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల అశోక్,ఎంపీపీ చంద్రయ్య, ప్యాక్స్ ఛైర్మన్‌లు బండ నర్సయ్య యాదవ్, సంకినేని రామ్మోహన్‌రావు,ఎంపీటీసీ రేణుక, ఉపసర్పంచ్ చంద్రం, నాయకులు రాఘవరెడ్డి, రైతులు ఉన్నారు.

## ఫోటోఎక్స్పోను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సంక్షేమసంఘం ఫోటో టేక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పోను ఫోటో వీడియో గ్రాఫర్లందరు సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమాలు పిలునిచ్చారు. గురువారం రోజున స్థానిక నెహ్రూ చౌరస్తా వద్ద సుల్తానాబాద్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ల రాజు ఆధ్వర్యంలో ఫోటె ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18,19,20తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోలో పాల్గొని ఎక్స్పోల ద్వారా నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవటానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ రమేష్‌బాబు, బోయిని వినోద్, రాపోలు తిరుపతి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు కుమార్‌కిశోర్, పరశురాం, బిట్ల రమేష్, ఎదుల్ల సంపత్, గంధం రాజేష్, చింటు, రామకృష్ణ, భార్గవక్రిష్ణ, అశోక్, శ్రీమంతుల శివ, మల్లేశ్, సతీష్, అజయ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సన్మానించిన క్లబ్ సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:



ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్,జగిత్యాల క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత చెవి,ముక్కు,గొంతు చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఇటీవల మరణించిన క్లబ్ మెంబర్ జకిలేటి నరేంధర్ రావు కుటుబ సభ్యులకు 5 లక్షల చెక్కు అందజేసి,ధర్మాజీ పేట్ గ్రామానికి చెందిన దివ్యంగుడికి ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్‌ని సన్మానించిన జగిత్యాల క్లబ్ సభ్యులు.

## వివాహిత శవం లభ్యం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని ముంజంపల్లి గ్రామ శివారు కరీంనగర్ వరంగల్ ప్రధాన జాలగుట్ట వద్ద గుర్తుతెలియని వివాహిత శవం లభించిందని గురువారం మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జాలగుట్ట సమీపంలో సుమారు 45సంవత్సరాల వివాహిత శవం లభించిందని, వారం రోజుల క్రితమే మృతిచెంది ఉంటుందని పూర్తిగా కుళ్లిపోయి ఉందన్నారు. మృతురాలి ఆనవాలు పట్టుచీర, మెరుపు రంగు జాకెట్, చేతికి వాచ్ ఉన్నాయని సీఐ తెలిపారు.

## గుంతలు పూడ్చివేసిన సర్పంచ్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త

జగిత్యాల రూరల్ గుల్లపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నుండి గ్రామానికి వెళ్లే బైపాస్ రహదారి వర్షానికి గుంతలు గుంతలుగా ఏర్పడగా గ్రామ సర్పంచ్ జక్కుల తిరుపతి జేసిబి సహాయంతో గుంతలు పూడ్చివేసి రహదారి మరమ్మత్తులు చేపట్టారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్కూల్ పిల్లలకు,ఐకేపి సెంటర్,సొసైటీ సెంటర్‌కు గత కొంత కాలంగా వెల్లడానికి ఇబ్బంది కలుగుతుందని జెసిబి సహాయంతో గుంతలను పూడ్చడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సురేంధర్‌రెడ్డి,ఉప సర్పంచ్ గుర్రాల తిరుపతి,వార్డు మెంబర్ గంగారెడ్డి,గుర్రాల మాధవరెడ్డి,కొంగరి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ 34వ వార్డ్ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు అన్న పిట్ట రవీంధర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట పట్టణ యూత్ అధ్యక్షుడు గిరి,అడ్వకేట్ మల్లికార్జున్,యూత్ పట్టణ కార్యదర్శి రవిశంకర్ పిట్ట శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన శ్రీమన్నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండల తాటిపెల్లి గ్రామంలో సురభి గోశాల, గీతా సత్సంగ్,వికాస తరంగిణి, సత్యసాయి సేవాసమితి, జగిత్యాల వారి నిర్వహణలో శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక గారిచే 48వ శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచన జ్ఞానయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్ కుమార్.

## కౌన్సిలర్ సతీమణిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి సతీమణి అనారోగ్యంతో జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## వాల్మీకి బోయలను
# గిరిజనుల్లో చేర్చాలి

**వాల్మీకి బోయలను బిసి-ఏ నుండి ఎస్టీ జాబితాలోకి మార్చాలి**
**వాల్మీకి బోయల దీక్షకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమంలో వాల్మీకి బోయల పాత్ర విస్మరించలేదని,వాల్మీకి బోయలను గిరిజనుల్లో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి నివేదించాలని,గిరిజనుల రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదని,వచ్చే విద్యా సంవత్సరం నాటికి వాల్మీకి బోయలను గిరిజనుల్లో చేర్చి రిజర్వేషన్లు వర్తింపజేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో రిజర్వేషన్ల సాధన కోసం బిసి-ఏ నుండి ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టిన వాల్మీకి బోయల శిబిరాన్ని గురువారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సందర్శించారు.వాల్మీకి బోయలకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయలు గిరిజనుల జాబితాలో ఉన్నారని,తెలంగాణలో మాత్రం బిసి ఏ కెటగిరిలో ఉన్నారని గుర్తు చేశారు.ఒకే తెగను వివిధ ప్రాంతాల్లో వివిధ కేటగిరిలో చేర్చడం సరికాదని ఆయన అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో బిసి-ఎ కేటగిరిలో ఉన్న లంబాడా తెగను గిరిజనుల్లో చేర్చారని గుర్తు చేశారు. వాల్మీకి బోయలు వివిధ రాష్ట్రాల్లో ఎస్టీ జాబితాలో ఉన్నారని,తెలంగాణలో మాత్రం బిసి-ఎ లో ఉండడం సమంజసం కాదు అని జీవన్‌రెడ్డి అన్నారు న్యాయమైన డిమాండ్ సాధన కోసం మీ వెంటే నేను వాల్మీకి బోయలకు ఎమ్మెల్సీ భరోసా వాల్మీకి బోయలను బిసి ఏ కేటగిరి నుండి ఎస్టీల్లో చేర్చి రిజర్వేషన్లు వర్తింప చేయాలనే న్యాయమైన డిమాండ్ కోసం మీ వెంటే నేను ఉంటానంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వాల్మీకి బోయలకు భరోసా ఇచ్చారు. ఎస్టీల రిజర్వేషన్స్ పెంచాలని 2022 సెప్టెంబర్ 16న ప్రభుత్వానికి లేఖ రాశానని జీవన్‌రెడ్డి అన్నారు.అదే నెల 30న ప్రభుత్వం జీవో నెంబర్ 33 రిజర్వేషన్ల పెంపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం చేసి ఏడెళ్లు గడుస్తోందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ నివేధికను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అన్నారు.వచ్చే విద్యాసంవత్సరం నాటికి వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు 70వ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, టిటిడి దేవస్థానం బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 70వ జన్మదిన వేడుకలను మెట్‌పల్లిలో టిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు గురు వారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 70వ పుట్టిన రోజును పురస్కరించుకుని అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనా మావళి వంటి పూజ కార్యక్రమాలు ఎమ్మెల్యే దంపతులు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. కాగా పురోహితులు వేదమంత్రో చ్ఛరణాల మధ్య ఎమ్మెల్యే కల్వకుంట్ల దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువ,



పూలమాలలో ఘనంగా సన్మానించి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో సింగిల్ విండోచైర్మెన్ నేరేళ్ళ మోహన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయ కులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కట్ చేశారు. అనంతరం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి ఎమ్మెల్యే ఫోటో జ్ఞాపికను ఎమ్మెల్యేకు బహు కరించారు. కాగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, పలు యూత్ సభ్యులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో కోట బుచ్చి గంగాధర్, చింతల నారాయణ, పొడం రాజు, అర్చకులు ఆశోక్‌శర్మ, టిఆర్ఎస్ నాయకులు, చైర్‌పర్సన్‌లు, జడ్పిటిసిలు, కౌన్సిలరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయమును సందర్శించిన నూతన కార్యనిర్వహణ అధికారి

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయమునకు నల్లగొండ శ్రీలక్ష్మి నరసంహస్వామి ఆలయమునకు బదిలీపై వచ్చిన నూతన కార్యనిర్వహణాధికారి ఎండపల్లి మారుతి మన ఆలయమునకు విచ్చేసి పనులను పరిశీలించడం జరిగింది. కమిటీ సభ్యులు ఆయన్ను ఆహ్వానించి అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి మంగళ శాసనములు అందించడం జరిగింది. నిర్మాణ కమిటి సభ్యులు ఈఓ గారిని సన్మానించడం జరిగింది. ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భక్తులు మరియు ఆలయ నిర్మాణ కమిటి పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలో విద్యార్థులకు వేసిన టిడి వ్యాక్సిన్

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల ఇండో హై స్కూలులో వైద్యాధికారి స్వాతి మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వరకు విద్యార్థినీ, విద్యార్థులకు టిడి వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌ని కలిసిన సర్పంచులు

మల్యాల, ప్రభాత వార్త:



రెండు రోజుల క్రితం జరిగిన జాయింట్ కలెక్టర్ల బదిలీలో భాగంగా జగిత్యాల జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా ( స్థానిక సంస్థల ) నియమితులైన మంద ముకరందును గురువారం మల్యాల మండలంలోని పలువురు సర్పంచులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు జేసి కార్యాలయం కు నూతనంగా నియమితులైన మంద ముకరందును కలిసి బోకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ రాసమల్ల హరీష్, గొర్రె గుండం సర్పంచ్ సుంకె లచ్చన్న, ఓగులాపూర్‌కు చెందిన పొన్నం మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిపి, షుగర్ మెడిసిన్ కిట్ల పంపిణీ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామంలో గురువారం బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎన్‌సిడి మెడిసిన్ కిట్లను పంపిణీ చేశారు. హరిపురం పాఠశాలలో 10 సంవత్సరాల నుండి 16 వయస్సు ఉన్న పిల్లలకు ధనుర్వాదం, ఫిట్స్ రాకుండా టిడి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మేరీ అంజలినా, ఏఎన్ఎం పద్మ, హెచ్ఎం మహేందర్ రెడ్డి, ఆశా వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆట ఓడినా, ప్రపంచ కప్ ఆకృతి ఆకట్టుకుంది

### -చెక్కపై అర అంగుళం సైజులో ప్రపంచ కప్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



క్రికెట్ ఆట మీద అభిమానంతో గురువారం జరిగిన ఇండియా-ఇంగ్లాండ్ క్రికెట్ పోటీ జరిగిన నేపథ్యంలో మల్లాపూర్ మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రజినికాంత్ ఇండియా టీం గెలవాలని కోరుతూ చెక్కతో అర అంగుళం సైజులో ప్రపంచ కప్పును తయారు చేసి అబ్బురపరిచాడు. కాగా ఇండియా టీం ఆటలో ఓడి పోయినా రజినికాంత్ చెక్కతో చిన్న సైజులో తయారు చేసిన ప్రపంచ కప్ ఆకట్టుకుంది. ఇట్టి ఆరంగుళం ప్రపంచ కప్ ఆకృతిని చూసి గ్రామస్థులు, క్రికెట్ అభిమానులు రజినికాంత్‌ని అభినందించారు.

## ప్రధాని పర్యటనను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెల 12న దేశ ప్రధాని నరేంద్ర మోడీ రామగుండం పర్యటనను నిరసిస్తూ టిబిజికెఎస్ నాయకత్వం ఆదేశాలతో ఆర్జీ 2 ఏరియాలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై నల్లబ్యాడ్జీలు ధరింపజేసి నిరసన తెలిపారు. రెండవ సారి అధికారంలోకి వచ్చి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ప్రధాని మోడీ విధానాలను అవలంబిస్తూ పర్యటనను వ్యతిరేకిస్తున్నామని, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని అప్పుడు కార్మిక క్షేత్రం రామగుండంలో అడుగు పెట్టాలని అయిలి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల రాములు, సిరిశెట్టి రాములు, రాజారాం, బుచ్చి రాములు, రామచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాపా రావు, సంపత్, శ్రీకాంత్, రాజు, రాకేష్, అన్ని కమిటీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులున్నారు.

## కోరుట్ల ఎమ్మెల్యేకు బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పుట్టిన రోజు సందర్భంగా మల్యాల మండలం టిఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మల్యాల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, పోతారం సింగిల్ విండో చైర్మన్ అయిల్నేని సాగర్ రావు, కేడిసిసి డైరెక్టర్ రామచంద్ర రావులు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావును కలిసి బోకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని సాయికృష్ణ కూడలి వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. కాగా మహాత్మ గాంధీ విగ్రహ దాతగా మహాజన్ నర్సింలు నిలిచారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జన్మదినం సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎమ్మెల్యేచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘానికి ఎప్పుడు ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, మాడిశెట్టి ప్రభాకర్, ముక్క పవన్, వెలగందుల తిరుపతి, పుల్లూరి నవీన్, బండారి ప్రసాద్, బండారి గోపి, పాల్గొన్నారు.

## ఓసిపి 3 బేస్క్ వర్క్‌షాప్‌లో మూడు నూతన ఎస్కార్ట్ యంత్రాల ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో గల బేస్ వర్క్‌షాప్‌లో ఎస్కార్ట్ కంపెనీకి చెందిన 12 టన్నుల సామర్థ్యం కలిగిన మూడు నూతన లిఫ్టింగ్ యంత్రాలను ఏరియా జిఎం ఎ.మనోహర్ గురువారం పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూతన యంత్రాలకు ఒక్కో యంత్రానికి 22,69,696 రూపాయల ఖర్చుతతో మూడు కొనుగోలు చేసి ఓసిపి 3 ప్రాజెక్ట్‌కు అందించడం పట్ల సంస్థ సిఅండ్ఎండికి, డైరెక్టర్లకు జిఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు జి.మోహన్ రెడ్డి, అధికారులు రాధాక్రిష్ణ రావు, దుర్గాప్రసాద్, భారత్ కుమార్, రామక్రిష్ణ, సురేందర్, పివి.రమణ, రాజేశం, ఎస్కార్ట్ కంపెనీ ప్రతినిధులు తదితరులున్నారు.

## నవంబర్ 15న సర్వసభ్య సమావేశానికి అధికారులు హజరు కావాలి

### - ఎంపిడివో

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నవంబర్ 15న మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారని, కావున వివిధ శాఖల వారిగా సంబంధిత అధికారులు సమయానికి హజరు కావాలని ఎంపిడివో జి. సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల ప్రభాత వార్త:**

కొడిమ్యాల మండలంలో గురువారం రోజున టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కోరుట్ల శాసన సభ్యులు, జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్, ఖాదీ బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొడిమ్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 70వ జన్మదిన వేడుకలు అలాగే



రాజకీయ జీవితం ప్రారంభించి 25 ఏళ్ళ ప్రస్థానం సందర్భంగా, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, ఎంపిటిసి సామల లక్ష్మన్, రైతు బంధు మండలాధ్యక్షులు అంకం రాజేశం, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, తెరాస నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కొలాపురం రమేష్, బైరి వెంకటి, అబ్దుల్ శుఖూర్, గుంటి తిరుపతి, కాయిత రాజు, మొగిలి రాకేష్, రాగి రఘునందన్, పర్లపల్లి భాస్కర్, సుంకె నరేష్, బొడ్డు మహేష్, ఈదూరి మహేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎక్కడ....?

**- పారిశుధ్యం పనులు పర్యవేక్షణ లోపం...!**
**- పడకేసిన పరిశుభ్రత...!**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో 39 వార్డులలో పారిశుధ్య పనులు పర్యవేక్షించే అధికారి ఎక్కడ...? సిరిసిల్ల పట్టణంలో ప్రతిరోజు వందల మంది పారిశుధ్య కార్మికులు వార్డులలో చెత్తను మరియు మురికి కాలువలను శుభ్రం చేస్తుంటారు. అలాగే స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు చెత్త సేకరణ వీధి వీధి తిరుగుతూ సేకరణ చేస్తుంటారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయడంతో గత నెల అక్టోబర్‌లో మెమో జారీ చేశారు. దీంతో పారిశుధ్య కార్మికులు చేసే పనులను ప్రతిరోజు పర్యవేక్షించాల్సిన సానిటరీ ఇన్స్‌పెక్టర్ లేక పారిశుధ్యం పడకేసింది. బస్టాండ్ నుండి పెద్ద బజారు వెళ్లే దారిలో మురుగు కాల్వ



తీయకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. పెద్ద బజారు రహదారి వెంట చెత్తను గుట్టలుగా పారవేస్తున్నారు. పై అధికారులు మెమో జారీ చేయడంతో పై అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండానే విధులకు హాజరు కావడం లేదు. ట్రేడ్ లైసెన్స్‌లను టైముకు ఇవ్వకపోవడం, ఫీజులు వసూలు మరియు డంప్ యార్డు నిర్వహణ సరిగా చేయనందుకు సానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు మెమోలు జారీ చేశామని అధికారులు తెలిపారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ 18 రోజులుగా విధులకు హాజరు కాకపోవడంతో ఆ విభాగంలో దరఖాస్తు చేసుకున్న వారు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ సహాయకులుగా పర్మినెంట్ క్లర్క్ ఒకరు మరియు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ కోసం తాత్కాలిక ఉద్యోగి ఒకరు, హెల్త్ అసిస్టెంట్ ఒకరు, నిర్వహణ మరియు జీతాలు, లైసెన్సులు, ఫైల్స్ కోసం ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ ఒకరు వీరందరూ కలిసి ఆ విభాగంలో పనిచేస్తున్నారు. వీరిని సమన్వయం చేసుకుంటూ సానిటేషన్ వర్క్స్, చిన్న చిన్న మరమ్మతులు మరియు ట్రేడ్ లైసెన్స్‌లు, బర్త్ అండ్ డెత్ దరఖాస్తుదారులను క్లియర్ చేయాల్సిన బాధ్యత వీరి అందరిపై ఉన్నది. గత కొన్ని రోజులుగా అధికారి రాకపోవడంతో పెండిగ్‌లో దరఖాస్తులు అలాగే ఉన్నాయి. పారిశుద్ధ పనులు నిర్వహణ నిలిచిపోవడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పారుపల్లి టిఆర్ఎస్ గ్రామ మహిళా కమిటీ నియామకం

**ముత్తారం, ప్రభాతవార్త.**



మంథని నియోజక వర్గ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో తెరాసా మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని పారుపల్లి గ్రామ కమిటీని నియమించారు. అధ్యక్షురాలుగా పేసరి పావని, ఉపాధ్యక్షురాలుగా శ్రీరాముల సమ్మక్క, ప్రధాన కార్యదర్శిగా నీలం సరిత, సంయుక్త కార్యదర్శిగా పేసరి రాజేశ్వరీ, ప్రచార కార్యదర్శి నారెడ్ల సారక్క, కమిటీ కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా వారికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్శ లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీరటి రవి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ముత్తారంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ ప్రారంభం

**ముత్తారం, ప్రభాతవార్త.**




రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ముత్తారం రైతు ఉత్పత్తి దారుల సంస్థ కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ముత్తారం జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంస్థకు ఒక పవర్ స్ప్రేయర్, నాలుగు బ్యాటరీ స్ప్రేయర్స్, రెండు డ్రమ్ సీడర్స్, పది టార్పాలిన్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, రైతు ఉత్పత్తి దారుల సంఘం సిఇఓ శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ చైర్మన్ సిహెచ్.సమ్మయ్య, వెలుగు రేఖ చైర్మన్ రజిత, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ కిరణ్, బి.నవ్య, డాక్టర్ అర్చన తదితరులున్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గన్నెవరపు సమ్మయ్య రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో ఉండగా, చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు ఖర్చు అవుతుండగా నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చులకై ఛత్రపతి శివాజీ యువసేన తరుపున 43,061 రూపాయలను ఆయన భార్యకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసిన ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగెపల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగెపల్లి సతీష్, ఉపాధ్యక్షులు



కొమ్ము శ్రీనివాస్, నాయకులు మచ్చగిరి రాము, గన్నెవరపు రవి, నర్సన్న, లక్కాకుల మధు, మోర ప్రశాంత్, జంగెపల్లి శ్రీనివాస్, రవి తదితరులున్నారు.




## యాదవ హక్కుల పోరాటసమితి అధ్యక్షులుగా శ్రీనివాస్

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన దండవేని శ్రీనివాస్‌ను నియామిస్తు జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలుక భగవాన్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యధర్శి ఎలుక రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట్ల గంగాధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెరాసా మండల యూత్ అధ్యక్షున్ని పరామర్శించిన జడ్పి చైర్మన్

**ముత్తారం, ప్రభాతవార్త.**



అనారోగ్యంతో బాధ పడుతూ కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెరాసా మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్ పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. అదేవిధంగా మైదంబండ గ్రామానికి చెందిన ఎర్రం గంగారంను కూడా జడ్పి చైర్మన్ పరామర్శించారు.

## ఎస్ఆర్ఎస్పి కాలువపై కల్వర్ట్ నిర్మాణం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మండలంలోని కన్నాల, బోడగుట్టపల్లి ఎస్ఆర్ఎస్పి కాలువపైన సొంత ఖర్చుతో కన్నాల ఉప సర్పంచ్ పుట్ట రంజిత్ కాలువకు ఇరువైపుల కల్వర్ట్ నిర్మించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఎస్ఆర్ఎస్పి కాలువపైన ఇరువైపుల కల్వర్ట్ కూలిపోవడంతో ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ దారి వెంట వందలాది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. స్కూల్ బస్సులు, సైకిల్స్, ఇతర వాహన చోదకులు ఈ రోడ్డు వెంట నిత్యం ప్రయాణిస్తుంటారు. కొంత మంది అదుపు తప్పి కాలువలో పడ్డ సందర్భాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో కన్నాల ఉప సర్పంచ్ పుట్ట రంజిత్ తన సొంత ఖర్చులతో కల్వర్ట్ నిర్మించడం పట్ల పలువురు రంజిత్‌ను అభినందించారు.

# ఆధ్యాత్మిక చింతనే అభివృద్ధి నాంది

- మానవుల ప్రేమ ఆప్యాయత పెంపొందాలి - ప్రముఖ జ్యోతి శ్త్రాస పండితులు నంబీ
- వేణుగోపాల చార్య కౌశిక - గోపూజ చేసిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- హాజరైన జెడ్పి చైర్‌పర్సన్,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు - వేలాదిగా తరలివచ్చిన సుహాసినిలు,భక్తులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ప్రేమ ఆప్యాయతలు మంచి మనసు ఉంటేనే ఎంతో అభివృద్ధి చెందుతారని,జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతి,వాస్తు శాస్త్ర పండితులు శ్రీనంబీ వేణగోపాల చార్య కౌశిక అన్నారు.జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి సురభి గోశాల ప్రాంగణంలో గత 7 రోజులుగా ఆహ్లాధాకర వాతావరణంలో సాగుతున్న 48వ భాగవత సప్తాహం గురువారంతో ముగిసింది.7 రోజుల కార్యక్రమాలు ప్రముఖ జ్యోతిష్య,వాస్తు,పౌరాణిక వేద పండితులు,శ్రీనంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో కన్నులపండుగగా సాగాయి.వేలాదిమంది సుహాసినిలతో పాటు భక్తులతో గోశాల ప్రాంగణం కిక్కిరిసి పోయింది.తులసి కళ్యాణం,ఆచార్యులు ఆలపించిన కీర్తనలు,భక్తులను ఎంతగానో అలరించాయి.ఈ సందర్బంగా వేణుగోపాల చార్య మాట్లాడుతూ మానవసేవా మాదవసేవ అని పేర్కొన్నారు.పర్యావరణం బాగుంటేనే మానవాళి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతోందని అన్నారు.గోపాల కృష్ణుని చరిత్రను భక్తులకు వేణుగోపాలచార్య సవివరంగా భక్తులకు వివరించగా భక్తులు భక్తి





పారవశ్యంతో మనిగితేలారు.మధ్యలో కృష్ణుని కీర్తనలతో భక్తులు తన్మాయత్వం చెందారు.కృష్ణుని లీలలు అంతా ఇంతా కాదని,చిన్నతనంలో ఆయన చేసిన అల్లరి చేష్టలు అమోఘమన్నారు.తమ్ముడైనా కృష్ణుడు మన్ను తిన్నాడని అన్న పర్మరాముడు తల్లి యశోధకు చెబితే కృష్ణుని వద్దకు వచ్చిన యశోద మన్ను తిన్నావటా నోరు చూపించుమనగా నోటిలో ముల్లోకాలను చూపించిన పరమాత్ముడని వేణుగోపాల చార్య అభిభాషించారు.భగవంతుడు తల్చుకుంటే జరుగకూడదని ఏది లేదని చెబుతూ నాగుపాము పై కృష్ణుని పాదాల గుర్తు ఉంటుందని వివరించారు.నాకు ఏ కులం లేదని నాది గోకులమని అని కృష్ణుడు చెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,ప్రముఖ వాస్తు,జ్యోతిష్య విద్యాంసులు నమిలికొండ రమణాచార్యులు,గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు తాటిపర్తి జీవన్‌రెడ్డి,ఎల్.రమణ,శ్రీకాంత్‌రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి రాధిక,పొలాస లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ రేపల్లి హరికృష్ణ,గోశాల అధ్యక్షుడు రాజిరెడ్డి,కార్యదర్శి కమలాకర్‌రావు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, జీడిగే పురుషోత్తం, ఆర్టీఏ సభ్యులు సుధాకర్‌రావు, టీవి సూర్యం, సత్యసాయి సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి పర్యటనకు నిరసనల సెగ

- నిరసనలు తెలపడానికి కార్మిక సంఘాల వ్యూహం
- ఆర్ఎఫ్‌సిఎల్ పరిసర ప్రాంతాలను అదుపులోకి తీసుకున్న కేంద్ర బలగాలు
- గగన విహారంలో కూడా శత్రువులను పసిగడుతున్న ప్రత్యేక బలగాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు నిరసనలు తెలపడానికి కార్మిక సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మేరకు టిబిజికెఎస్, ఐఎన్‌టియుసి, ఎఐటియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు తదితర సంఘాలతోపాటు విప్లవ కార్మిక సంఘాలు కూడా ప్రయత్నాలు జరుపుతున్నాయి. అయితే ఇప్పటికే కేంద్ర బలగాలు ఆర్ఎఫ్‌సిఎల్ పరిసర ప్రాంతాలను ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో భూ ఉపరితలం పైన కూడా గగన తలంలో కూడా జల్లెడ పడుతున్నారు. శత్రు దేశాల ఉగ్రవాద కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి ప్రాంతంలో అన్ని కార్మిక కాలనీలలో నిఘా విపరీతం చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై వివిధ సంస్థల దాడులు అరెస్టుల దరిమిలా రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తం అయిందని భావిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో కొనసాగుతున్న



బొగ్గు సంస్థ సింగరేణి కాలరీస్ సంస్థలోని కొన్ని బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరణ కోసం ఉద్దేశించిన నాలుగు బ్లాక్‌లు సింగరేణి సంస్థకు అప్పగించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించాలని శుక్రవారం సాయంత్రం మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించాలని, కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇదంతా తిప్పికొట్టడానికి ప్రతి వ్యూహాలు జరుగుతున్నాయి.

## గృహాల పేరుతోనే మున్సిపాలిటీకి పన్నులు

- లక్షల్లో ఆదాయానికి గండి - మదింపు చేస్తే..మరింత ఆదాయం

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పురపాలక సంఘంలో ఆదాయ వనరులు కళ్ళ ముందు కనిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సిరిసిల్ల పట్టణంలో అనేకంగా వ్యాపార సముదాయాలు ఉన్నాయి. వాటికి నామమాత్రంగానే



పన్నులు వసూలు అవుతున్నాయి. దీనికి కారణం చాలా మంది ఇంటి యజమానులు గృహ అనుమతులు తీసుకొని వ్యాపార దుకాణ సముదాయాలను నిర్మిస్తున్నారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత వాటిని వ్యాపారస్తులకు అద్దెకిస్తూ ఇంటి పేరుతోనే మున్సిపాలిటీకి పన్నులు చెల్లిస్తున్నారు. దీంతో పన్ను రూపేణా వచ్చే ఆదాయం తక్కువ మొత్తంలోనే సమకూరుతుంది. నూతనంగా ఏర్పడ్డ పురపాలికల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఆయా మున్సిపాలిటీలో ఆదాయం లేక కార్మికులకు వేతనాలు సైతం చెల్లించలేని పరిస్థితి ఉంది. ఇలాంటి ఆదాయ వనరులపై సంబంధిత అధికారులు దృష్టిసారించడం లేదు.



ఫలితంగా మున్సిపాలిటీకి లక్షల్లో రావాల్సిన ఆదాయం తగ్గుతుంది. ఇలాంటి వాటిని గుర్తించి వ్యాపార సముదాయాలకు విధించే పన్నును మదింపు చేస్తే ప్రయోజనం కలుగుతుంది. మున్సిపాలిటీ ముందే ఉన్న గుర్తించని అధికారులు. గృహ అనుమతితో బిల్డింగ్ నిర్మాణం చేసే కింద గోదాము ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారు. పత్తిపాక వీధిలో ఇండ్లను మాడిఫికేషన్ చేసి దుకాణదారులకు అద్దెకిస్తూ వేల రూపాయలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీకి పన్నులు వందల రూపాయలు కడుతున్నారు. ఇందులో ఎక్కువ శాతం ఇళ్ల పేరుతో అనుమతి పొందినవే ఉన్నాయి. వ్యాపార సముదాయాలకు పన్ను రెట్టింపు ఉంటుంది. దుకాణ సముదాయాలు నిర్మించుకున్న వ్యాపారులు కేవలం ఇంటిపన్ను మాత్రమే చెల్లింస్తుండడంతో మున్సిపాలిటీకి ఆదాయానికి గండి పడుతుంది. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వీటిని గుర్తిస్తే మున్సిపాలిటీ ఆదాయం లక్షల్లో పెరిగే అవకాశం ఉంది.

## సింగరేణి ఆర్జీ 2లో బొగ్గు నాణ్యత వారోత్సవాలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. గురువారం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై క్వాలిటీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులతో, ఉద్యోగులతో కలిసి బొగ్గు నాణ్యత వారోత్సవాల ప్రతిజ్ఞను చేశారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలు మాత్రమే ముఖ్యం కాదని,నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు సరఫరా చేయాలని సూచించారు. సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 10 నుంచి 16 వరకు బొగ్గు నాణ్యత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్,అధికారుల సంఘం అధ్యక్షులు జి.మోహన్ రెడ్డి, అధికారులు రాధాక్రిష్ణ రావు, ధనుంజయ, ఎస్.అనిల్ కుమార్, మురళీక్రిష్ణ, వెంకట మోహన్, చంద్రమౌళి, సునీత, సురేష్‌బాబు, ధనలక్ష్మిబాయి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, వేణుగోపాల్, పివి.రమణ తదితరులున్నారు.

## అల్ఫోర్స్‌లో బాలల దినోత్సవ ప్రతిభాపాటవ పోటీలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యతో పాటు పలు పోటీ పరీక్షల నుంచి విస్తృతంగా అవగాహన కల్పించాలని, దాని ఆధారంగానే సమాచారం ఇవ్వాలని అశాలను విభజించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి భచ్చోంకా వారోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే పలు ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించాలని, అందులో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని తద్వారా చాలా అనుభవం పొందుతారని చెప్పారు. మన దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చాలా చారిత్రాత్మకమైనవని అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 3,4,5వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించడం జరిగినదని, చెప్పారు. చిత్రలేఖనంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన బాలలకు బహుమతులు అందజేశారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జీవితం ప్రతి ఒక్కరు పాటించాలని, వారు నిర్ణయించబడిన పలు నియమ నిబంధనలను క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** గురువారం రోజున అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ దినోత్సవాన్ని బికాం విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా: హరికాంత్ విచ్చేసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అకౌంటింగ్ రోజు యొక్క ప్రాముఖ్యతను ఆధునిక పోటీ ప్రపంచంలో అకౌంటింగ్‌కు ఉన్న డిమాండ్ గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల కరెస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో అకౌంటింగ్ ద్వారా ఎలా సమతుల్యతను సాధించవచ్చో వివరిస్తూ వ్యాపార రంగంలో అకౌంటింగ్‌కు గల అవకాశాలను విలువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కామర్స్ విభాగం అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష మంది కార్యకర్తలతో ప్రధాని సభను విజయవంతం చేస్తాం

**- బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి**




**మంథని - ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించటానికి ఈనెల 12న ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగసభకు లక్షమంది కార్యకర్తలతో బారీ స్థాయిలో విజయవంతం చేయటానికి బిజెపి శ్రేణులు సిద్దంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి తెలిపారు. గురువారం మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సులో ఏర్పాటుచేసిన బిజెపి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన జిల్లా ఇంఛార్జీ రావుల రామనాథ్, భూపాలపల్లి ఇంఛార్జీ యుగదీశ్వర్, మాజీఎమ్మెల్యే రాంరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 12న రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్)ను జాతికి అంకితం చేయటానికి రామగుండం వస్తున్న ప్రధానికి బిజెపి నాయకులు ఘన స్వాగతం పలుకటానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. ఎరువుల కర్మాగారం ప్రారంభం అనంతరం నిర్వహించే బహిరంగ సభకు వీలైనంత ఎక్కువగా రైతులను తరలించటానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులకు అందించే ఎరువుల బస్తా వేలరూపాయలతో తయారు అవుతున్నను దానిని రైతులపైన భారం పడకుండా కేంద్రం రూ.200లకే సబ్సీడీపైన రైతులకు మోదీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఏవిధంగా న్యాయం చేయటం లేదన్నారు. ప్రధాని సభకు కెసిఆర్‌కు ఆహ్వానం అందలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాలుగు రోజుల క్రితమే కేంద్రం లేఖ అందించిందని ఆయన తెలిపారు. మోదీ ఎదుట నిలబడే ధైర్యం లేకనే కెసిఆర్ తప్పించు తిరుగుతున్నాడని అదేవిధంగా మునుగోడులో బిజెపిది నైతిక విజయమని ఆయన అన్నారు. వామపక్షాలను తోకపార్టీలతో పోల్చిన కెసిఆర్ మునుగోడులో వారి సహాకారాన్ని తీసుకోవటం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వేల్పుల రాజు, నాయకులు జంగంపల్లి అజేయ్, మల్క మోహాన్‌రావు, నాంపల్లి రమేశ్, బాస్కర్‌రెడ్డి, సంపత్, శ్రీమన్నారయణ, కోయల్‌కార్ నిరంజన్, బిరుదు గట్టయ్య, చిలువేరి సతీష్‌కుమార్, భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, సబ్బని సంతోష్, మచ్చగిరి రాము, మహిళా నాయకురాలు అలుగు కృష్ణవేణి, మౌనిక, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఈడీ దాడులు అప్రజాస్వామికం

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**



**మంథని -ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి వారిపైన ఈడీ, ఐటీ సంస్థలతో దాడులు చేయించటం అప్రజాస్వామికమని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. గురువారం పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని కరీంనగర్‌లోని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌పైన ఖమ్మంలో ఒద్దిరాజు రవిచంద్రపైన ఉద్దేశపూర్వకంగా వారి వ్యాపారాలపైన కేంద్రం కుట్రపూరితంగా ఈడీ, ఐటీ సంస్థలచే దాడులు చేయిస్తుందన్నారు. లక్షల కోట్ల కుంభకోణం జరుగుతే రావాల్సిన ఈడీ, ఐటీ సంస్థలు రాష్ట్రంలో రాజకీయనాయకుల వ్యాపారాలపైన దాడులు చేయటం సిగ్గు చేటన్నారు. కరీంనగర్, ఖమ్మంలో జరిగిన ఈడీ,ఐటీ దాడుల్లో ఎంతవరకు డబ్బులు స్వాధీనం చేసుకున్నారో ప్రజలకు వివరించాలన్నారు. ఇలాంటి దాడులపై కేంద్ర ప్రభుత్వం పున:సమీక్ష చేసుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం రాజకీయంగా తేల్చుకోవాలని దొంగచాటుగా వ్యాపారాలపైన దెబ్బతీయటం సరికాదన్నారు. మునుగోడులో ఓడిపోయిన నాటినుండి కక్షసాధింపు చర్యలు చేపట్టుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణలో మనుగడ లేకుండా పోతుందన్నారు. ఈ సమావేశంలో కాపుసంఘం నాయకులు కొత్త శ్రీనివాస్, ఆకుల కిరణ్, కందే రమేశ్, ఆకుల రాజబాబు, అంభీరు బాపు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాళ్ల బియ్యం పంపిస్తారా..?

**-పౌష్టికాహారం అందించకుంటే చర్యలు**

**-రైస్‌ను తిరిగి తీసుకపోవాలని అధికారులకు ఆదేశాలు**

**-నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన జడ్పీ అధ్యక్షురాలు అరుణ**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** విద్యార్థులకు రాళ్ల రైస్ పంపిస్తే ఎలా తింటారనీ, వెంటనే వాటిని తీసుకపోయి నాణ్యమైనా బియ్యం పంపించాలనీ పౌరసరఫరా అధికారులను జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ ఆదేశించారు. గురువారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఉన్న ఏకలవ్య గురుకుల ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డక ఆశ్రమ పాఠశాలలు ప్రైవేట్ ధీటుగా పని చేసేలా కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకునేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. హాస్టల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకవచ్చేలా పని చేస్తే ఊపేక్షిలేదన్నారు. ఎనిమిది కిలోల బియ్యంలో పావుకిలో వరకు రాళ్లు వస్తే, విద్యార్థులకు ఎలా తింటారని ఆగ్రహం వ్యక్తం చేసింది. అదేవిధంగా కుల్లిన కూరగాయాలు పెట్టకుండా, నాణ్యమైనా ఆకు కూరలు పెట్టాలన్నారు. మరోమారు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అదనపు తరగతి గదులతో పాటు క్వార్టర్ల పనులు ఆమె పరిశీలించి, పనుల పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పది కాలాల పాటు మన్నికగా ఉండాల్సిన భవనాల నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నాసిరకం ఇసుకతో నిర్మాణం చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలనీ సంబంధిత డీఈకి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నాణ్యతలేని పనుల పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్ మాట్లాడి, నాణ్యతమైనా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులతో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆమె వెంట సర్పంచ్ పోకల అశోక్,ఎంపీపీ చంద్రయ్య, ఎంపీటీసీ రేణుక, ప్యాక్స్ చైర్మన్‌లు బండనర్సయ్యయాదవ్, సంకినేని రామ్మోహన్‌రావు, గ్రామస్తులు ఉన్నారు.





# పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం పర్యవేక్షించిన జగిత్యాల మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్.టిఆర్ నగర్ యందు ఎనిమల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి,పట్టణ ప్రకృతి వనములను సందర్శించి పెరుగుతున్న మొక్కలను బ్యాగ్ కన్వర్షన్ చేసి నర్సరీలలోని మొక్కలను సంరక్షించుటకు,అట్టి మొక్కల పేర్లు తెలిసే విధంగా బోర్డులను ఏర్పాటు చేయుటకు గాను హరితహారం కోఆర్డినేటర్ శ్రవంతిని ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ గంగాధర్.అలాగే టియూఎఫ్ఐడిసి నిధులచే రాజీవ్ బైపాస్ బిటి రోడ్డు మరమ్మత్తుల పనులను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.వెంట మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి.శరణ్‌తేజ,హరితహారం కోఆర్డినేటర్ శ్రవంతి,వర్క్ ఇన్స్పెక్టర్ యాదగిరి,మోహన్ ఉన్నారు.

# అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బాడిస్ కలెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించిన మంద మకరంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్, కమిషనర్ గంగాధర్, ఎఈ శరన్‌తేజలు.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పిటిసి

**- మండల అభివృద్ధిని పట్టించుకుని అధికారులు**




**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రభుత్వ అధికారుల పని తీరుపై స్థానిక జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో మండల ఎంపిపి మమత అధ్యక్షత వహించగా జడ్పిటిసి శ్రీరాంశ్యాం, ఎంపిపి తిరుపతి రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు హాజరై విద్య, వైద్య, ఆరోగ్య, విద్యుత్, వ్యవసాయ, నీటి పారుదల, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించి సంబంధిత అధికారులు గ్రామంలో పర్యటించినప్పుడు సర్పంచులకు, ఎంపిటిసిలకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం లేదని గ్రామంలో సమస్యలను తెలిపేందుకు ఆఫీస్‌కు వెళ్ళినప్పుడు వారు ఏదో ఒక పనిలో ఉంటున్నారని, గ్రామంకు వచ్చినప్పుడు కలవడం లేదని సమస్యలను ఎవరికి వివరించాలో తెలియడం లేదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు పట్టిన వ్యక్తులు సరైన సమయంలో పనులు పూర్తి చేయడం లేదని ఆరుతడి పంటలకు నీరు అందించాల్సి ఉండగా కాలువలను సరి చేయలేదని, విద్యార్థులకు కావాల్సిన ఆహారం పోషక ఆహారం అందించడం లేదని రైతులకు సరైన సమయంకు ఎరువులు అందడం లేదని, నకిలీల వలన రైతులు మోసపోతున్నారని, జమ్మికుంట నుండి తనుగుల వరకు రోడ్డు చాలా ఆధ్వానంగా తయారైందని, ఇసుక దందాను ఆపడానికి పాలకపక్షంలో ఉన్న నాయకులు స్పందించి రోడ్డులను సరి చేయాలని కోరారు. వివిధ అంశాలపై అధికారులతో వాగ్వివాదానికి దిగారు.

**మండలం యొక్క అవస్థలపై పట్టింపులేని అధికారులు...:** జమ్మికుంట మండలంలో నిత్య ఇసుక రవాణాతో రహదారులు జీర్ణావస్థకు చేరి ప్రజలు, రైతులు నానా అవస్థలు పడుతున్న ఇప్పటి వరకు అర్ అండ్ బి అధికారులు కానీ ఇసుక కాంట్రాక్టర్లు కానీ పట్టించుకోకపోవడంపై జడ్పిటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలంలో నెలకొన్న సమస్యలపై జిల్లా పరిషత్ జరిగిన సర్వసభ్య సమావేశంలో సమస్యలపై ఏ కరువు పెట్టిన ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడంపై జడ్పిటిసి తో పాటు పలువురు సర్పంచులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మండలం యొక్క సమస్యలపై అధికార యంత్రాంగం స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వరి కోతల ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఆర్ఆర్‌బి అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తూ రైతులు నానా అవస్థలు పడుతున్న పట్టించుకోకపోవడంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సతీష్ రావు, డిప్యూటి తహశీల్దార్ సమ్మయ్య, ఎంఈవో, ఏవో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పరిశీలనాత్మక శక్తిని పెంచేందుకు సంచార విజ్ఞాన గణిత ప్రయోగ శాల

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో పరిశీలనాత్మక శక్తిని పెంచేందుకు సంచార విజ్ఞాన గణిత ప్రయోగ శాల ఏర్పాటు చేయడం జరుగుతుందని డిఇఓ మాధవి అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు హనుమంతుని పేట, మారేడుగొండలో సంచార ప్రయోగ శాల ద్వారా విద్యార్థులకు పలు ప్రయోగాలు నిర్వహించి గుణాత్మక విద్య అందించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులో శాస్త్రీయ అభిరుచిని, పరిశీలనాత్మక శక్తిని పెంపొందించాలనే ప్రధాన లక్ష్యంతో సంచార విజ్ఞాన గణిత ప్రయోగ శాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, లక్ష్మయ్య, సర్పంచ్ కన్నం జై, రిసోర్స్ పర్సన్ సిహెచ్. మల్లేష్ గౌడ్, సురేందర్, కె.జగదీశ్వర్ రెడ్డి, శంకరయ్య, కె.మహిపాల్ రెడ్డి, శంకర్, కె.అనిల్ కుమార్, తిరుపతి ఉపాధ్యాయులున్నారు.



## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

తంగళపల్లి, ప్రభాతవార్త :
కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నిర్వహిస్తున్న వైద్య శిబిరాలతో నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం చేరువ అవుతుందని మెడికవర్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్ అన్నారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని టిఆర్ఎస్



మండల నాయకులు చిలుక రఘువర్మ ఆధ్వర్యంలో తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్వహించారు. ఇందులో వంద మందికి ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణలోనే ముగ్గురు గుండె వైద్య నిపుణులను కలిగి వుండి ఎల్లవేళలా అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ఆసుపత్రి మెడికవర్ అన్నారు. ఈ శిబిరంలో వైద్యులు డా.పూజిత్ ఆసుపత్రి ఎక్జిక్యూటీవ్ లక్ష్మీరాజ్యం, క్యాంప్ కోఆర్డినేటర్ కిరణ్, ఉపసర్పంచ్ సాయిరాం, వార్డు సభ్యులు గాలి భాగ్యలక్ష్మి సత్యం, దూస మహేందర్, గంగం ప్రశాంత్, జక్కని రమేష్, కళ్యాడపు కుమార్, గాజుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పత్తి పురుగు నివారణపై క్షేత్రస్థాయిలో అవగాహన

రుద్రంగి, ప్రభాతవార్త :
రుద్రంగి మండలం మానాల క్లస్టర్ పరిధిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో దెగావత్ తండాలో రైతులకు జిల్లా ఏరువాక కేంద్రం, వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వరనయంలో పత్తి పంటలో రసం పీల్చే పురుగులు,



గులాబీరంగు పురుగుపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వ హించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ పిజెటిఎస్ఎయు యూట్యూబ్ ఛానల్, కిసాన్ సారథి గురించి వివరి ంచారు. క్షేత్ర సందర్శనలో భాగంగా పత్తి పంటలో రసం పీల్చే పురుగు నివారణకు ఎసిఫెట్ 1.5 గ్రా. లేదా ఇమోడాక్రోప్లిడ్ 0.3ఎంఎల్ లేదా ఫోనికమిడ్ 0.3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలను ఎకరానికి 8 పెట్టుకోవాలని, దీని నివారణకు ప్రొఫెనోఫాస్ 0.4 గ్రా. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. ఒక లీటరకు కలిపి స్ప్రే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వి.విజయ్, గ్రామ సర్పంచ్ దెగావత్ సరిత తిరుపతి, మండల ఎంపిడివో శంకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని గురువారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు కార్తీక దీపాలు వెలిగించి నిలువెత్తు బెల్లాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా ఆలయ పిఆర్‌వో చంద్రశేఖర్ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.




## ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏకు మార్చాలని తహసీల్దార్‌కు వినతి

తంగళపల్లి, ప్రభాతవార్త :
ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఏకు మార్చాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు మునిగెల రాజు ఆధ్వర్యంలో తంగళపల్లిలో తహసీల్దార్ సదానందంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఏకు మార్చడానికి ప్రభుత్వం 2008లో వేసిన ధవుల సుబ్రహ్మణ్యం కమిటీ నివేదికను కోర్టులో సమర్పించి 2009 ఫిబ్రవరి జీవో నెంబర్ 15 ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఏకు మార్చిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్న సుబ్రహ్మణ్యం కమిటీ ఇచ్చిన నివేదికను కోర్టుకు సమర్పించి బిసి-డి నుండి బిసి-ఏకు మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే 2 వేల కోట్లతో ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు మునిగెల రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ్జిరి సతీష్, రాష్ట్ర కార్యదర్శి చుక్క శేఖర్, శ్రీను, శేఖర్, గుండవేని అనిల్, దేవరాజు, బాలరాజ్, అంతయ్య, చందు, వంశీ, రాజు, వెంకటేష్, నవీన్, అజయ్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నేతృత్వంలో సర్పంచి అట్టపల్లి రమ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. 0 నుంచి 18 సంవత్సరాలలోపు పిల్లలు యొక్క సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. బాల్య వివాహాలను అరికట్టాలని, పిల్లలపై అత్యాచారాలు, అక్రమ దత్తతను అడ్డుకోవాలని, భిక్షాటన చేయు పిల్లలు ఇంకా ఏవిధమైన పిల్లల సమస్యలు ఉన్నా ఈ కమిటీ పరిష్కరించుకోవాలని లేనిచో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంకేమైనా సమస్యలుంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. బాలల హక్కులను రక్షించడం, గ్రామాన్ని బాలల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు, అవగాహన క్యాంపు

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలో గురువారం రామాలయం గుడి ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ పరీక్షలు అవగాహన క్యాంపు నిర్వహించారు. ఇందులో సుమారు 100 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసి షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతిరోజు సిరిసిల్లలోని అన్ని వార్డులలో చుట్టుపక్కల గ్రామాల్లో షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ గుగ్గిళ్ల జగన్‌గౌడ్, కోశాధికారి లయన్ భానుచందర్, పిడిసిఎస్ లయన్ దుర్గా ప్రసాద్, పిడిసి లయన్ అనంతుల శివప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.



## బాలికల సాధికారతపై అవగాహన

చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బాలికల సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాశాఖ ప్రవేశపెట్టిన బాలికల సాధికారత జట్టు(గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మె ంట్ క్లబ్) కార్యక్రమంలో భాగంగా బాలికలకు లింగ సమానత్వం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగత భద్రత, కౌమార దశ, మానసిక మార్పులు, పాఠశాలలో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంలో బాలికలు లింగ అసమానతలకు, లైంగిక వేధింపులకు గురికాకుండా పాటించవలసిన అంశాలపై ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ పూల, ఏఎన్ఎం రేణుక, మమత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తుల శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలంటే ధైర్యం, చదువు అవసరమని, బాలికలు ఎలాంటి పరిస్థితులైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైతే ఉపాధ్యాయుల, పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతిరాణి, లచ్చిరెడ్డి, ప్రసాద్, మెడికాల అంజయ్య, వేణుగోపాల్, గంగనర్సయ్య, రవి, వైద్య సిబ్బంది మమత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా పిఆర్టియు సభ్యత్వ నమోదు

వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ మండలంలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది. వేములవాడ మండలం మర్రిపల్లి కస్తూర్బా గాంధీ కళాశాలలో ఉపాధ్యాయులు పిఆర్‌టియు సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టీయు ఎల్లవేళలా కృషిచేస్తుందని తెలిపారు. చెక్కపల్లి నూకలమర్రి అనుపురం పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, మండలాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహా ఆది సేవా సమితి ఆధ్వర్యంలో జయంత్‌కు ఆర్థిక సహాయం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
మహా ఆది సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మోతె జయంత్ ఎంబిబిఎస్ చదువు కొరకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సభ్యులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ... మాదిగ, మాదిగ ఉప కులాలకు ఈ సంస్థ సహాయం చేస్తుందని తెలిపారు. మాదిగ ఉద్యోగులు మాదిగ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో మహా ఆది సేవా సమితి పై చదువులకు సహాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్వామి పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్‌ను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

**మల్యాల, ప్రభాత వార్త:**
చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇటీవల



హైదరాబాద్‌లో కంటి శస్త్ర చికిత్స చేసుకోగా గురువారం మల్యాల మండల టిఆర్ఎస్ నాయకులు ఆయనను పరామర్శించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రవిశంకర్ బూరుగుపల్లిలోని స్వగృహం కు వెళ్ళి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మల్యాల సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాల రామ్ లింగా రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బల్మూరి వెంకట్

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన బొమ్మ మల్లయ్య, అందాసు కొమురయ్య, పర్లపల్లి లింగయ్య, వల్భాపూర్ గ్రామంలో మౌనిక,



బండిరయ మల్లయ్య, లస్మక్కపల్లి దశరపు విష్ణు వర్ధన్, వీణవంకలో వణమాముల రంగాచారి, రెడ్డిపల్లిలో కట్ట ఐలయ్య, పోతిరెడ్డిపల్లిలో గజ్జెల ఒదెలు, కోర్కల్‌లో రాయనవేన కనుకమ్మ, అదే విధంగా దేశాయిపల్లి, మామిడాలపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ బల్మూరి వెంకట్ గురువారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, నాయకులు నర్సింహా రెడ్డి, కోమల్ రెడ్డి, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరుతో మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామానికి చెందిన ఆదిచర్ల గురు మహర్షి అనే వ్యక్తి బుద్ధుల గోపాల కృష్ణ అనే వ్యక్తికి ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, మాయ మాటలు చెప్పి 1,31,000 రూపాయలు తీసుకుని మోసం చేశాడని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి గురువారం తెలిపారు.

## ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులు తరలి వెళ్ళాలి

### -- బిజెపి జిల్లా అధ్యక్షులు

**వీణవంక, ప్రభాత వార్త:**
ఈనెల 12న ప్రధాని నరేంద్ర మోదీచే రామగుండంలో ఎరువుల కర్మాగారం ప్రారంభోత్సవానికి రైతులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళాలని జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి అన్నారు. గురువారం వీణవంక



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోదీ ప్రధానిగా అధికారం చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రంలో రైతులకు ఎరువుల ఇబ్బందులు తలెత్తకుండా రామగుండంలో ఎరువుల కార్మాగారాన్ని ప్రారంభిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రైతులు ఇబ్బందులు తొలిగిపోతున్నందున సభకు నాయకులు, రైతులు అధిక సంఖ్యలో తరలివెళ్ళి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు రామిడి ఆది రెడ్డి, జిల్లా నేతలు నర్సింహ రాజు, సమ్మిరెడ్డి, గౌతం రెడ్డి, రాజు, రమణ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగా శిక్షణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం కోసం మండలంలోని నుస్తులాపూర్ పాఠశాలలో సహజ యోగ ద్వారా కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా



శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతుల నిర్వాహకులు శ్రీనివాస్ రవీంద్ర మాట్లాడుతూ... నిత్య యోగా సాధన ద్వారా సమతుల్యత జీవనం, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. జ్ఞాపక శక్తి ఏకాగ్రత, మనో ధైర్యం యోగాతో మెరుగుపడతాయని పేర్కొన్నారు. వ్యక్తిత్వం వికాసానికి ఏకాగ్రత తోడ్పతుతుందని అన్నారు. క్రమం తప్పకుండా ధ్యానం చేయడం ద్వారా చెడు అలవాట్లు నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. బాల బాలికలకు గంట పాటు యోగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్. లక్ష్మణ్ రావు, ఉపాధ్యాయులు ఉమారాణి, రాజ్యలక్ష్మి, వాసవి, మధుసూదన్ రెడ్డి, శ్రీరమణి, విజయ లక్ష్మి, మైథిలి, వివేకానంద చారి, అరుణ దేవి, సురేఖ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
రామకృష్ణా కాలనీలోని వేల్పుల రాజయ్య, భూతం కుమార్, కళ్లెం చంద్రయ్యలు ఇటీవల మృతి చెందగా గురువారం సర్పంచ్ మీసాల అంజయ్య వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఇంటింటికి వెళ్ళి సానుభూతి తెలిపారు. రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల అంజయ్య, ఉప సర్పంచ్ ప్రణీత్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సంపత్ రెడ్డి, నాయకులు పొలం అంజయ్య, తోటపల్లి గణేష్, మాచర్ల అనిల్, తూర్పాటి అజయ్, కిన్నెర సంపత్, ఒడెలు, కిన్నెర బాలస్వామి, వినుకొండ విట్టల్, కిన్నెర అంజి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వార్షికోత్సవ జాతర మహోత్సవం...

**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండలం మానాలలోని వీరబ్రహ్మేంద్రస్వామి 17వ జాతర



మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలోని వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం నుండి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, విడిసి చైర్మన్ గోపిడి రవీందర్‌రెడ్డి, లక్కాకుల రమేష్, బాధనవేని రాజారాం, ఇండ్ల లస్మయ్య, మాజీ సర్పంచ్ బుర్ర నారాయణగౌడ్, తూము జలపతి, బాధనవేని రాజన్న పాల్గొన్నారు.

## హై జెనిక్ కిట్స్ పంపిణీ చేసిన రెడ్ క్రాస్ సభ్యులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో తంగళపల్లి జిల్లా పరిషత్ స్కూల్‌నందు పదవ తరగతి చదువుతున్న 27 మంది



విద్యార్థినులకు హైజెనిక్ కిట్స్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు గుడ్ల రవి, కార్యదర్శి శివప్రసాద్, ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రావు, వేణుకుమార్, బుడిమే శివ, ఉపాధ్యాయులు దూస గోవర్ధన్, రాపెల్లి ఆనందం, శ్రీనివాస్, అంజయ్య, రమాదేవి, అరవింద్ పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
ప్రమాదవశాత్తూ తాటిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తన తోటి గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ లక్ష్మీరాజ



ంగౌడ్(75) తన రోజువారీ వృత్తి పనిలో భాగంగా సోమవారం ఉదయం కల్లు తేవడానికి తాటిచెట్టు ఎక్కడానికి వెళ్ళి ప్రమాదవశాత్తూ తాటిచెట్టు పై నుండి జారిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి కార్మికులు చికిత్స నిమిత్తం నల్లగొండ లక్ష్మీరాజంగౌడ్‌ను ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన నల్లగొండ లక్ష్మీరాజంగౌడ్‌ను ఆదుకోవాలని లక్ష్మీపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు గద్దం అజయ్‌గౌడ్, తోటి గీత కార్మికులు వేడుకున్నారు.

## కాపు మంత్రిపై దాడులు సరికావు

**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రపై ఈడీ, ఐటీ దాడులు చేయడం కక్షపూరితంగా ఉందని వేములవాడ మున్నూరుకాపు సంఘం నాయకులు మండిపడ్డారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో గురువారం కాపు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరుకాపు రైతు సంఘం అధ్యక్షులు లైసెట్టి మల్లేశం, నియోజకవర్గ కన్వీనర్ గోస్కుల రవి, వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు సోమినేని బాలు, చందుర్తి మండల సలహాదారులు ఈర్లపల్లి రాజు, కౌన్సిలర్లు మారం కుమార్, ఇప్పపూల అజయ్, గోలి మహేశ్, కాపు సంఘం నాయకులు రామతీర్థపు రాజు, పుల్కం రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నరసయ్య, వెలిచాల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర అధ్యక్షుడు ప్రమాణ స్వీకారంలో జిల్లా నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా కాసాని జ్ఞానేశ్వర్ ఇటీవల నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలుగు దేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన అధ్యక్షతన నూతన రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొని కార్యాలయంలో పార్టీ బలోపేతానికి కార్యాచరణలను చంద్రబాబు నాయుడు వివరించారు. ఈకార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, జిల్లా పార్లమెంట్ యూత్ అధ్యక్షుడు గాలిపెల్లి నాగన్న, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు దేవిదాస్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని నందిగామ గ్రామంలో జడ్పీ నిధుల నుంచి రూ.2లక్షల రూపాయలు మంజూరు చేసి నాలి పనులను, రూ.1లక్ష రూపాయలతో మంజూరైన బోర్వెలను గురువారం తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు జడ్పీటీసీని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాబన్న, మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రకాష్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, నాయకులు రాజేశ్వర్, వెంకన్న యాదవ్, రాము, వసంత్, ప్రతాప్, గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలలో ఆర్థిక నిర్ణయంపై చర్చ జరగాలి

బోథ్, ప్రభాతవార్త:

ప్రతి గ్రామ సంఘ సమావేశం రోజు ఆర్థిక నియమావళిపై చర్చ జరగాలని, ఏజెండా పెట్టాలని నిర్ణయించారు. గురువారం బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు ధ్యాగలరాణి అధ్యక్షతన గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. వందన గ్రామ సంఘ ఆర్థిక నియమావళిపై చర్చించారు. ఈసందర్భంగా సీసీ గంగాధర్ మాట్లాడారు. ప్రతి నెల గ్రామ సంఘంలో ఆర్థిక నియమావళి లావాదేవీలపై సంఘ సభ్యులు కట్టే పొదుపులు సీఐఎఫ్ అసలు వడ్డీలుపై చర్చ జరగాలని, కట్టిన డబ్బుకు సంఘ సభ్యులు రిసిప్ట్ పొందాలని తెలిపారు. బ్యాంక్ స్త్రీనిధి సంఘాల నుంచి తీసుకున్న అప్పులను క్రమం తప్పకుండా నెల నెల చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ కార్యవర్గ సభ్యులు వీవోఏ చిన్నయ్య, సభ్యులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల బస్, రైల్వే పాసులకు దరఖాస్తుల స్వీకరణ

బోథ్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్‌లోని బస్టాండ్‌లో ఈనెల 11న దివ్యాంగులకు బస్‌పాస్, రైల్వేపాస్‌ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపుకు వచ్చేటప్పుడు సదరం సర్టిఫికెట్, కలర్ జిరాక్స్‌లతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పాస్ ఫోటోలు తీసుకొని మధ్యాహ్నం 12గంటలకు బస్ స్టాండ్ వద్దకు రావాలని తెలిపారు. మిగితా వివరాలకు 9182190549 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కళాశాల మైదానానికి రూ.3లక్షలు మంజూరు

బోథ్, ప్రభాతవార్త:

బోథ్ పట్టణ యువత పోలీసు ఆర్మీ తదితర ఉద్యోగాల కోసం శిక్షణ కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని బాగు చేయాలని బుధవారం స్థానిక సర్పంచ్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు తాహెర్ బిన్ సలాం, జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.3లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది

### -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక నూతన సంస్కరణలను అమల్లోకి తెచ్చిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా బాధితులకు ఎన్‌సీడీ కిట్లను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో పట్టణంలోని పుత్లిబౌలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చేసుకునే మాత్రలతో కూడిన కిట్లను ఈసందర్భంగా కార్యక్రమ అతిథులు పంపిణీ చేశారు. పట్టణంలోని కేఆర్‌కేకాలనీలో తాజాగా ప్రారంభించిన బస్తీ దవాఖానా ద్వారా వందలాది మందికి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు వినోద్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లోయలో పడి ఎద్దు మృతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రానికి చెందిన లింగాల రమేష్ రైతుకు చెందిన ఎద్దు లోయలో పడి మృతి చెందింది. గురువారం సాకినాపూర్ గ్రామానికి చెందిన లోయలో ఒక ఎద్దు ఒడ్డుపైకి వస్తుండగా కాలు జారీ లోయలో పడిపోవడంతో ఎద్దు అక్కడిక్కడే మృతి చెందినట్లు పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రామ్ తెలిపారు. ఎద్దు విలువ రూ.35వేలు ఉంటుందని తెలిపారు. తనను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.9లక్షల ప్రొసిడింగ్ అందజేత

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని సొనాల గ్రామ పంచాయతీలో ఎస్సీ సంక్షేమ కోసం నూతన కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రూ.5లక్షల ప్రొసిడింగ్‌ను ఎంపీపీ తుల శ్రీనివాస్ అందజేశారు. అలాగే ఎన్నో ఏండ్లుగా మరమ్మతుకు నోచుకోని ఎస్సీ కమ్యూనిటీ భవనం మరమ్మతుల కోసం రూ.4లక్షల ప్రొసిడింగ్‌ను అంబేద్కర్ భవనం వద్ద సంఘం అధ్యక్షుడు సొన్న హరీష్‌కి అందజేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బత్తుల రమేశన, మద్యల మహేశ్, మాజీ ఎంపీటీసీ లలిత, ప్రేమ్‌రాజు, మంచాల భీమన్న, అంబేద్కర్ సంఘం కోశాధికారి పాముల సునీల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

సిరికొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ తోకల రాజన్న ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నగేష్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తోకల రాజన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, ఉప సర్పంచ్ చిన్న రాజన్న, టీఆర్ఎస్ నాయకులు రంజాని, లక్ష్మణ్, రోహిదాస్, తోకల రాజు, ఎన్.రాజు ఉన్నారు.

## బీజేపీ దిష్టిబొమ్మ దహనం

బోథ్, ప్రభాతవార్త:



బీసీ,మున్నూర్ కాపు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి గంగుల కమలాకర్ పై బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, దీనిని ఖండిస్తూ గురువారం బోథ్ బస్టాండ్ ఆవరణలో ఎంపీపీ తుల శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను, దేశమంతా వారు సాధించలేకపోయామని కక్షతో ప్రజల దృష్టిని మళ్లించడానికి చిల్లర రాజకీయాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలను మానుకొని హుందాగా వ్యవహరించాలన్నారు. లేని పక్షంలో ప్రతి మండలంలో నిరసన సెగలు వెల్లువెత్తుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:



బోథ్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకుడు రామణగౌడ్ భార్య ఇటీవలే మృతి చెందారు. ఈవిషయం తెలిసిన ఎంపీపీ తుల శ్రీనివాస్, నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచుల సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు మహేందర్, షేక్ కార్యకర్తలు వారి కుటుంబానిన్ర పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపడాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

జైనూర్,ప్రభాతవార్త :

ఆశ్రమంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం మండలంలోని మార్లవాయి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఉన్న ప్రొఫెసర్ హైమాన్‌డార్ఫ్ ఎలిజబెత్ దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ప్రశ్నోత్తరాలు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి చదువున్న విద్యార్థులతో ముచ్చటించారు పరీక్షలంటే భయం వద్దని, ప్రణాళిక బద్దంగా చదువుకుంటు మంచి మార్కులు సాధించాలన్నారు. బోర్డుపై గణితం ప్రశ్నలు రాసి





జవాబులు విద్యార్థులతో తెలుసుకున్నారు. విద్యార్థులతో తరగతి గదిలో కూర్చుని విద్యార్థులకు అందుతున్న విద్యబోధన తీరును పరిశీలించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపైన దృష్టిసారించాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చారిత్రాత్మిక గ్రామమైన మార్లవాయిని పర్యటన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని, ఈ మేరకు గ్రామ శివారులో పర్యాటకుల కోసం కాటేజ్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంలో పద్మ శ్రీ కనక రాజు, ఎంపీడీఓ ప్రభుదయ, ఐకేపి ఏపీఎం సుజాత, సర్పంచ్ కనక ప్రతిభ, వెంకటేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

## బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన డీఎస్డిఓ

ముథోల్,ప్రభాతవార్త :



ముథోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల వసతిగృహంను గురువారం డిఎస్డీఓ రాజేశ్వర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పలు వివరాలను వసతి గృహ అధికారిణి శారదను అడిగి తెలుసుకున్నారు. వసతి గృమం శిథిలావస్థలకు చేరడంతో నూతన భవన మంజూరు కొరకు ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా త్వరలో వసతి గృహం తాత్కాలిక భవనంలో మార్చుతామని తెలిపారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాసర ఆలయ నూతన ఈఓగా విజయరామారావు

బాసర,ప్రభాతవార్త :



తెలంగాణ దేవాదాయ శాఖ కమీసనర్ గారి ఆదేశాల మేరకు శ్రీ జ్ఞానసర్వతి దేవస్థాన కార్యాలయంలో నూతన కార్య నిర్వాహణ అధికారిగా విజయ రామారావు బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు దేవాదాయ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహాయ కమీషనర్‌గా విధులు నిర్వహించి బాసర దేవస్థానానికి రెగ్యూలర్ ఈఓగా బదిలీపై విచ్చేశారు. వీరికి వైదిక, పరిపాలన సిబ్బంది ఆలయన మరాద్యలతో స్వాగతి పలికారు.

## ట్రాక్టర్ బోల్తా పడటంలో రైతు మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ధాన్యం తీసుకు రావడానికి పొలం వద్దకు ట్రాక్టర్‌లో వెళుతుండగా అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడగా ఏలేటి చుక్కరెడ్డి(40) అనే రైతు మృతి చెందాడు. పెద్దగుట్ట వెనుక ప్రాంతంలో పొలం వద్దకు వెళుతుండగా కోతులు అడ్డుగా రావడంతో వాటిని తప్పించబోయి రాళ్ల గోడపైకి వెళ్లడంతో బోల్తా పడగా చుక్కరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. చుక్కరెడ్డికి భార్య నవ్య, తల్లి సంత్రవ్వ ఉన్నారు.

## వేతనాలు చెల్లించాలి పారిశుధ్య కార్మికుల విధుల బహిష్కరణ

ముథోల్,ప్రభాతవార్త :



ముథోల్ మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్యకార్మికులు గురువారం విధులను బహిష్కరించి నిరసనన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తమకు వేతనాలు చెల్లించడం లేదని, ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తమకు వేతనాలు చెల్లించడం లేదని, ఈ నేపథ్యంలో కుటుంబాలతో పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించే వరకు విధులు నిర్వహించమన్నారు. వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఈఓ పవన్ కుమార్, సర్పంచ్ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. విధులు బహిష్కరించడంతో చెత్త చెదారంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## సింగరేణి ఆర్జీ Iలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి ఆర్జీ 1లో గురువారం నుంచి బొగ్గు వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిఎం కల్వల నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బొగ్గు నాణ్యత పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఆర్జీ 1 ఏరియాలో ఈ నెల 10 నుంచి 16 వరకు బొగ్గు నాణ్యత వారోత్సవాలను నిర్వహించడం జరగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం నాణ్యతే ప్రగతికి ప్రామాణికం దాని పరిరక్షణ అందరి బాధ్యత అనే నినాదంతో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు గంద్ర దామోదర్ రావు, పొనగోటి శ్రీనివాస్, సలీం, రామక్రిష్ణ, అమరేందర్ రెడ్డి, రాజం, ఆంజనేయులు, బాలసుబ్రహ్మణ్యం, ఆంజనేయ ప్రసాద్, కిరణ్ రాజ్‌కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, సలీం, బంగారు సారంగపాణి తదితరులున్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## నేటి ధర్నాను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం చేపడుతున్న శాంతియుత ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసీ ఏజెండ్ల సమాఖ్య అధ్యక్షుడు అంజన్న, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు భారత ఆర్థిక మంత్రిత్వశాఖ వద్ద ఏజెండ్ల సమస్యలు పరిష్కారం కాని డిమాండ్లు, ఇన్సురెన్స్‌లో ఐఆర్‌డీఏ తీసుకున్న నిర్ణయాలనున వెనక్కి తీసుకోవాలనే డిమాండ్‌తో ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, కాగజ్‌నగర్ బ్రాంచ్‌ల పరిధిలోని ఎల్ఐసీ ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లారు. ఈ నెల 14 నుండి 21 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వారం రోజుల పాటు ప్రతీరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 21న జాతీయ గ్రంథాలయ ముగింపు సమావేశం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాని కోరారు. ఈ సమావేశంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నాయకులపై కక్ష సాధింపు చర్యలు సరికాదు

### - ఇడి, ఐటి దాడులు చేయిస్తున్న కేంద్రం తన వైఖరి విడనాడాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



లక్షల కోట్లు దోచుకున్న వారిని వదిలి పెట్టి, కావాలని మున్నూరు కాపు నాయకులపై కక్ష సాధింపు చర్యలను చేపడుతూ ఇడి, ఐటి దాడులు చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని విడనాడాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు ముద్దుబిడ్డ, రాష్ట్ర బిసి సంక్షమ్త్రు, పౌర సరపరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్య సభ సభ్యులు వడ్డిరాజుల రవి చంద్ర ఇండ్లలలో ఈడి, ఐటి దాడులను నిరసిస్తూపెద్దపల్లి పట్టణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం, పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప టెంపుల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు ఉప్పు రాజ్ కుమార్, ఆకుల వివేక్ పటేల్, జడల సురేందర, అమిరిశెట్టి రామస్వామి, బండారి రాంమూర్తిలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కక్ష గట్టి టిఆర్‌ఎస్‌లోని మున్నూరు కాపు నాయకులపై ఇడి, ఐటి దాడులను చేయిస్తుందని, దానిని ముక్త కంఠంత ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో లైశెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, పూదరి మహేందర్, నాంసాని నరేష్ బాబు, పునుకొండ సునీల్, దేవనంది దేవరాజ్, లక్కాకుల లింగయ్య, గంట రమేష్, కొమ్ము శ్రీనివాస్, మల్క కుమారస్వామి తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ గ్రామానికి చెందిన జంగిలి శ్రీనివాస్, కొంద్ర శివాంజలి, బొల్లం శ్యాం మృతి చెందగా గురువారం కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, గసిగంటి సంపత్, కొత్తకొండ శంకర్, కొంద్ర సురేష్, కవిత, ఆంజనేయులు, కొంద్ర సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర ఎంపీపీ టి.స్రవంతి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



రైతులు కష్టపడి పండించిన పంటను మధ్య దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, సర్పంచి కె.వెంకటేశ్వరరావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డిలు అన్నారు. గురువారం సుల్తాన్‌పూర్ గ్రామంలో పిఏసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రైతులు నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలను ఇస్తే కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఉమాపతి, ఏపీఎం సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్లు సీఈవో విక్రమ్, వార్డు సభ్యుడు సంపత్, మాజీ సర్పంచ్ సుధాకర్‌రావుతో పాటు రైతులు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి కూసుమట్ల రమాదేవి, జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తూ రైతుల పక్షపాతిగా పాలన కొనసాగిస్తుందని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం మండలంలోని పెద్దాపూర్ కుమ్మరికుంట, వెంకట్రావుపల్లి, కాచాపూర్ కిచులాటపల్లి బాలరాజుపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నీటి వనరులను పెంచి సాగునీరు అందించడం వల్ల వరి సాగు పెరిగి రైతులు ఆర్థికంగా బలోపేతం ఆవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎం.సంతోష్‌రావు, బంటు ఎల్లయ్య, కొత్త శకుంతల, కుంటారి రాజన్న, సింగిల్ విండో చైర్మన్లు వేణుగోపాలరావు, కుంజర్ల వెంకటయ్య, ఎంపీటీసీ దండే వెంకటేశం, మల్లేశం, స్వరూప, కుమార్, వైస్ చైర్మన్లు కంది మల్లారెడ్డి, ముత్తు లింగం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాంతాయలతో పాటు ఉపసర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభను విజయవంతం చేయాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఈ నెల 12న రామగుండంలోని ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ కోసం 6120 కోట్లు వెచ్చించి జాతికి అంకితం చేయనున్న సందర్భంగా ఎన్‌టిపిసి భారీ బహిరంగ సభకు రైతులు మహిళలు మేధావులు వ్యాపారస్తులు బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు రాయపాక మనోహర్ కోరారు.

# బ్యాంకర్లు రుణాలు రైతులకు సకాలంలో మంజూరు చేయాలి

### -జడ్పీ అధ్యక్షురాలు అరుణ

**కోనరావుపేట,ప్రభాతవార్త**

బ్యాంకర్లు రుణాలకు మంజూరు చేయడంలో రైతులను ఇబ్బందుల పెట్టకుండా సకాలంలో అందజేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ సూచించారు. గురువారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ సమగ్ర అవహన సదస్సుల్లో క్రాప్‌లోన్స్, మహిళ సంఘాల రుణాలల పై బ్యాంకర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బ్యాంక్‌లో తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొందిన రుణాలను



సకాలంలో బ్యాంకు చెల్లించి, వారి రైతులు సహకరించాలన్నారు. అలాగే వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు తీసుకోని రైతులు నష్టపోవద్దన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా సీఎం కేసీఆర్ రూ.10 వేలు అందిస్తున్నారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా బ్యాంకర్లు సైతం వినియోగదారులకు రుణాల పట్ల అవగహన కల్పించడంతో పాటు వారికి మెరుగైనా సేవలందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ చంద్రయ్య, జడ్పీసీఈవో గౌతం రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్‌కుమార్, ఎల్‌డీఎం మల్లిఖార్జున్, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్‌లు,



ఎంపీటీసీలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధాన మంత్రి

### - నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్

**ఓదెల, ప్రభాత వార్త:**



ఈనెల 12న నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం ఓదెల మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్‌లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ హాజరై మాట్లాడుతూ... నవంబర్ 12న ఆర్ఎఫ్‌సిఎల్ రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభోత్సావానికి భారతదేశ ప్రధాన మంత్రి మోదీ వస్తున్న సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల నుండి రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా 8 నుండి 9 సంవత్సరాల క్రితం గ్రామాలలో ఎరువుల కోసం రైతులు పడిగాపులు కాసేవారని ఆనాడు ఎరువుల కొరత ఉండేదని ఐదు సంవత్సరాల కర్మాగారాలు మూత పడడంతో రైతులు ఇబ్బంది పడ్డారని, ప్రధాని ముందుకు వచ్చి రామగుండం కర్మాగారంలో పాత టెక్నాలజీ తుప్పు కింద పోవడంతో 6120 కోట్లతో నూతన టెక్నాలజీతో తయారు చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చేసింది నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్నారు. గతంలో రైతులకు ఎరువులు దొరకనప్పుడు బ్లాక్ లోనే కొనేవారు. ఇప్పుడు రైతులకు అలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంటున్నాయని, 50 శాతం సబ్సిడీ కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. 75 సంవత్సరాలలో ఏ ప్రభుత్వం ఇవ్వలేదని పిఎం కిసాన్ ద్వారా రైతులకు నేరుగా ఖాతాలోనే పడుతున్నాయని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర 2060 రూపాయలు ఇస్తుందన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంతో కొంత నిరుద్యోగం తగ్గుతుందని ఎన్‌టిపిసి రామగుండం పవన్ హౌస్ ప్రాజెక్టులో 1600 మోగావాట్లు ఉత్పత్తిఅవుతుందని 3వేల మెగావాట్ల ఉత్పత్తికి అనుమతి ఇచ్చిందని, ఎనిమిది వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభత్వం మంజూరు చేసిందని ప్రస్తుతం అందులో 1300ల మెగావాట్ల ఉత్పత్తి పనులు పూర్తి అయినాయని దక్షిణ భారత దేశంలో 24 గంటల విద్యుత్ అందించడానికి పెద్దపల్లి జిల్లా నుండి అన్ని జిల్లాలకు గోదావరి నీరు అందిస్తుందని పెద్దపల్లి జిల్లా ఎన్నో పరిశ్రమలకు అనువుగా ఉందన్నారు. బొగ్గు గనులలో 49 శాతం రాష్ట్రానికి 51 శాతం కేంద్రానికి హక్కు ఉందన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారానికి ప్రారంభోత్సవానికి వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఘనంగా స్వాగతం పలికి రైతులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజన్న, సిలారపు పర్వతాలు, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, అల్లం సతీష్, తీర్థాల కుమారస్వామి, తోట్ల సతీష్ యాదవ్, బుద్ధి స్వామి, బొంగోని సమ్మయ్య, బోడకుంటి సతీష్, మెరుగు సారంగం, డాక్టర్ మల్లేష్, రాజేంద్ర ప్రసాద్, దాత రాకేష్, శాతల కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్

### మొక్కట్రావుపేట ఎల్లంపల్లి నిర్వాసితులకు 14.64 కోట్ల పెండింగ్ పరిహార చెక్కుల పంపిణీ
### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**వెల్గటూర్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు మంజూరి అయిన పునరావాస పెండింగ్ పరిహారం 14.64 కోట్ల చెక్కులు గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పంపిణీ చేశారు. 488 మందికి గాను డబ్బులు మంజూరి కాగా 349 మందికి మాత్రమే చెక్కులు అందించారు. మిగిలిన వారికి తుది విచారణ జరిపి చెల్లించనున్నట్లు తెలిసింది. దీనివల్ల ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో నిలి చిందన్నారు. ఆయన సహకారం వల్లనే 12 ఏళ్లు గడిచినా మొక్కట్రావుపేట తోపాటు చెగ్యం, ఉండేడా గ్రామాల పెండింగ్ ముంపు పరిహారం మంజూరి సాధించగలి గామన్నారు. ప్రత్యేక ప్యాకేజి క్రింద నిర్వాసితులకు మంజూరైన పునరావాస పరిహారం 488 మందికి అందుతుందని, ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈ ప్రాంత భూమిని తీసుకోవడం వల్ల త్రిమెన్ కమిటీ ఏర్పాటు చేసి జీవో 20 ద్వారా లబ్ధిచేకూర్చడం జరిగిందని ఇందుకు గ్రామ ప్రజల తరపున మంత్రి సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంతంలో ముంపు బాధితుల కుటుంబాలకు చెందిన 475 మంది యువకులకు 2 లక్షల చొప్పున పరిహారం అందించామని ఇది రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు. ఇలా ప్రభుత్వం కెసిఆర్ కనుసన్నల్లో 8 ఏళ్లలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి చెంది ప్రజల కళ్లముందు కనబ డుతుందని, కానీ కొంతమంది తెలంగాణలో అభివృద్ధి జరగనున్నట్లు చెబుతారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక్కపని ఎక్కడైనా చేసిందేమో చెప్ప గలరా అంటూ ప్రశ్నించారు. పనిచేస్తున్న ప్రభు త్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత, జెసి మంద మకారంద్, ఎంపిపి కూనమల్ల లక్ష్మిలింగయ్య, జెడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి, సర్పంచ్ యాగన్ల తిరుపతి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు పత్తిపాక వెంకటేష్, ఎంపిటిసి మూగల రాజేశ్వరి సత్యం, గ్రామ పాలకవర్గ సభ్యులు సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సింహాచలం జగన్, జూపాక కుమార్, చల్లూరి రామ చంద్రన్‌గౌడ్, ఎద్దూరి భరత్, అధికారులు, మండలాభివృద్ధి అధికారి సంజీవరావు, తహశీల్దార్ రమేష్, మహిళలు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన చెరుకుతోట సురేశ్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



ప్రదాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం ప్రగతిపథంలో ముందుకు పోతుండటంతో బిజెపి కార్యక్రమాలకు ఆకర్షితుడైన టిఆర్ఎస్ నాయకుడు చెరుకుతోట సురేశ్ గురువారం బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెరుకుతోట సురేశ్‌కు పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ రావుల రామనాథ్, భూపాలపల్లి ఇంఛార్జీ యుగదీశ్వర్, మాజీఎమ్మెల్యే రాంరెడ్డిలు సురేశ్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దా ్వరనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయని అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత నేడు బిజెపివైపు చూస్తున్నారని యువతకు కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో నుండి బిజెపి బలపడుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు వేల్పుల రాజు, ప్రధానకార్యదర్శి తోట మదూకర్,రాజేందర్, నాయకులు నాంపల్లి రమేశ్, భోగోజు శ్రీనివాస్,, బూడిద రాజు, రేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గంగుల ఇంటిపై ఈడీ దాడులకు నిరసనగా ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

మంథని - ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఇంటిపైన ఈడీ, ఐటీ దాడులకు నిరసనగా గురువారం మంథనిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని ఒకే సామాజిక వర్గంపైన కక్షసాధింపుచర్యలు చేపడుతూ రాజకీయంగా వారిని ఎదుర్కొనే దమ్ములేక వారి వ్యాపారాలపైన ఈడీ,ఐటీ సంస్థలతో దాడులు చేయించటాన్ని వారు ఖండించారు. ఇలాంటి పనులను కేంద్రం వెంటనే మానుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమలో మున్నూరు కాపుసంఘం డివిజన్ కోఆర్డినేటర్ ఆకుల కిరణ్, మండల కోఆర్డినేటర్ కండే రమేశ్, నాయకులు కొట్టే రమేశ్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు ఓనం ఆశోక్, ఆకుల రాజబాబు, కాసు తిరుపతి, బాలయ్య, ఐలి నర్సయ్య, రొడ్డ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో బారీగా చేరికలు

**- నియోజక వర్గ ఇంచార్జీ తడగొండసత్యరాజ్ వర్మ**

చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలోని ఆర్నకొండ, భూపాలపట్నం, గ్రామాలలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ తడగొండ సత్యరాజ్ వర్మ పర్యటించి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి ఆర్నకొండ వైఎస్ఆర్‌టిపి చొప్పదండి మండల అద్యక్షులుగా నియమిస్తూ నియోజకవర్గం ఇంచార్జీ సత్యారాజ్ వర్మ వైఎస్ఆర్‌తెలంగాణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బారీ సంఖ్యలో ఆర్నకొండ యువకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరారాడు. ఈ నెల 14న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేపడుతున్న ప్రజా ప్రస్థానంలో బాగంగా ఆర్నకొండ, చొప్పదండి, చాకుంట, రుక్మాపూర్ గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని వైఎస్ఆర్ అభిమానులు, బారీ సంఖ్యలో మహిళలు, యువకులు, మేదావులు విద్యార్థులు స్వచ్ఛందంగాపాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మహిళా నాయకత్వంలో తెలంగాణ తొలి మహిళా ముఖ్యమంత్రిని వైఎస్ షర్మిలరెడ్డి ద్వారా చూడబోతున్నామని సత్యరాజ్ వర్మ తెలిపారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వడ్లూరి గంగరాజు

చొప్పదండి ప్రభాతవార్త:

మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డులో నివాసం ఉండే మనుమండ్ల మహేష్ (35) ఆకస్మత్తుగా గుండెపోటు రావడంతో అతను మరణించగా జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్, 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగారాజు అతని కుటుంబాన్ని పరామర్శించారు. బాదిత కుటుంబానికి ఎలాంటి అండదండ లేదని, మృతునికి బార్య, ఇద్దరు కుమార్తెలు తల్లి ఆదారపడి ఉందని, ప్లంబర్ వృత్తి చేస్తూ జీవనం కొనసాగించాడని అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకుని ఏదైనా ఉపాధి వారి కుటుంబానికి కల్పించాలని ప్లంబర్ అసోసియేషన్ అద్యక్షులు వెంకటస్వామి, కౌన్సిలర్ వడ్లూరి గంగారాజును కోరగా, అంతేకాకుండా బాదితుడికి లేబర్ కార్డు ఉందని తెలుపగా వెంటనే కౌన్సిలర్ గంగరాజు లేబర్ ఆఫీసర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇన్సూరెన్స్ బాదిత కుటుంబానికి చేరాలని సంబందిత దృవీకరణ పత్రాలు తక్షణమే మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ద్వారా మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకువెళ్లి వారి కుటుంబాన్ని ఆదుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్లూరి వెంకటస్వామి, వార్డు స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణ్, అంజయ్య, జానీ, కోదాటి రాజయ్య, చిరంజీవి, కొత్తూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కెజిబివి విద్యార్థిని చికిత్స కోసం రూ. 1,20,555 అందించిన ఉపాధ్యాయులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కెజిబివి ఓదెల సంఘటనలో ఇటీవల గాయపడిన కొలనూర్ గ్రామానికి చెందిన కొల్లూరి నందిని వెన్నుముక ఆపరేషన్ కొరకు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాల ప్రభుత్వ ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందకు వచ్చి విరాళ సేకరణ చేవారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు తమ సహృదయతను చాటడం విశేషం. పెద్దపల్లి డిఈవో మాధవి అందజేసిన 8వేలు, గతంలో జడ్‌పిహెచ్‌ఎస్ కొలనూర్ ఉపాధ్యాయులు అందజేసిన 13వేలతో కలిసి మొత్తం రూ. 1,20,555 లను పెద్దపల్లి డిఈవో మాధవి, ఓదెల కాల్వశ్రీరాంపూర్ మండలాల ఎంఈవో ఆరెపల్లి రాజయ్య చేతుల మీదుగా విద్యార్థిని తల్లికి అందజేశారు. ఈ విరాళ సేకరణకు కృషి చేసిన ఉపాధ్యాయులు అమృత కిషోర్, ప్రణయ్, ఎమ్ఐఎస్ కో ఆర్డినేటర్ రమేష్‌లను డిఈవో మాధవి అభినందించారు. ఉపాధ్యాయులు కేవలం తమ వృత్తి పరంగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతల్ని కూడా నిర్వహించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. విద్యార్థిని తల్లి ఆర్థిక సహాయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. రమేష్, అమృత, కిషోర్, మోహన్, రాము, ప్రణయ్, ఖాజా ఖలీలోద్దిన్, రవీందర్ రెడ్డి, కాంపెల్లి లక్ష్మణ్, పురుషోత్తం, నరేష్, డిఈవో కార్యాలయ సిబ్బంది, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 31వ సారి రక్తదానం చేసిన గొల్లపల్లి నరేష్

చొప్పదండి ప్రబాతవార్త:



హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రిలో అత్యవసర సర్జరి నిమిత్తం మహారాష్ట్రకు చెందిన కుటుంబ సభ్యుడికి రక్తం అవసరం కాగా వాట్సాప్ గ్రూప్ ద్వారా సామాజిక కార్యకర్త బ్లడ్ డోనేషన్ మోటివెటర్ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సెక్రటరి విషయం తెల్సుకుని స్పందించి సకాలంలో చేరుకుని గొల్లపల్లి నరేష్ 31వ సారిగా రక్తదానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలిసిన వారికి సాయం చేయలేని పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత సమాజంలో వేరే రాష్ట్రం నుండి వచ్చిన పెషెంట్‌కి రక్తదానం చేయడం చాలా గొప్పకార్యం అని వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రక్తదానం చేసిన గొల్లపల్లి నరేష్ మాట్లాడుతూ తాను ఎల్లప్పుడు రక్తదానంకు ముందు ఉంటూ తన మిత్రులని కూడా రక్తదానం చేసేలా మోటివెట్ చేస్తూ రక్తం కొరత ఉండకుండా ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు.

## గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులు

చొప్పదండి ప్రభాతవార్త:




మండలంలోని పలు గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట, రెవెల్లి, పెద్దకుర్మపల్లి గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించగా ప్రముఖ న్యాయవాది మర్రి వెంకటస్వామి పాల్గొని పలు విషయాలపై ప్రజలకు అవగాహన పరిచారు. బాల్య వివాహాలు, చెక్‌బౌన్సులు, వరకట్నం, మహిళలపై జరుగుతున్న అఘయిత్యాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎల్ వి చైర్మెన్ వెల్మ బాపురెడ్డి, చైల్డ్ వేల్ఫేర్ కౌన్సిల్ సభ్యులు భూమయ్య, సర్పంచ్‌లు తొట్ల గంగమల్లయ్య, గుంట రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఒపెన్ స్టడి సెంటర్‌ను పరిశీలించిన ఎంపిపి

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ ఒపెన్ స్కూల్ సోసైటి ద్వారా నడుపుతున్న స్టడి సెంటర్ ఎక్సలెంట్ హై స్కూల్ నందు నిర్వహించబడుతున్న ఒపెన్ టెన్త్, ఇంటర్ కార్యక్రమాన్ని మండల పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒపెన్ టెన్త్, ఇంటర్ స్టడి సెంటర్ నిర్వహించడం నిరుపేద విద్యార్థులకు మద్యలో చదువు ఆపేసిన విద్యార్థులకు పదవ తరగతి పెయిల్ అయిన విద్యార్థులకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ అవకాశం నేరుగా 10వ తరగతి రాయలేని విద్యార్థులకు వయోజనులకు, స్త్రీలకు ఎంతో ఉపయోగమని అన్నారు. సుమారు 150 మ ంది ఒపెన్‌టెన్త్ పరీక్ష రాయడానికి నమోదు చేశారని ఒపెన్ టెన్త్ కళాశాల నడుపుతున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె. దేవానంద్, స్టడి సెంటర్ కో ఆర్డినేటర్ భక్తు విజయ్‌కుమార్, బండారి రవి, వడ్లూరి శ్రీనివాస్, బీసవేణి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా

- కరీంనగర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతాం
- సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి గంగుల



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి, నమ్మి గెలించిన ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని సవరన్ స్ట్రీట్ 43వ డివిజన్‌లో 20 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి గంగుల కమలాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... సిఎం అస్యూరెన్స్, స్మార్ట్ సిటి నిధులతో కరీంనగర్‌ను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి అంటే కేవలం నియోజకవర్గ అభివృద్ధి లాగా చూడకుండా ఉమ్మడి జిల్లా కేంద్రం అభివృద్ధిగా చూడాలన్నారు. ప్రభుత్వ నిధులతో నగరంలోని ప్రధాన, అంతర్గత రహదారులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో నిర్మించిన రోడ్లను సుందరంగా ఉంచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అధునిక మిషనరీని కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ భాద్య అని అన్నారు. నమ్మి గెలిపించిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని మంత్రి చెప్పారు. రోడ్ల నిర్మాణంలో ఉన్న ప్రాంతాల్లో ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి విషయంలో రాజకీయాలు చేయకుండా నగర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు నగరాన్ని సుందరంగా ఉంచడంలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునిల్‌రావు, డిప్యూటి మేయర్, కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## అప్సర డ్రైఫుడ్ హౌసింగ్ ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో యవర్‌రోడ్ యందు జగిత్యాల పట్టణానికి చెందిన అప్సర్ యొక్క అప్సర్ డ్రైఫూడ్ హౌస్‌ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.బుగ్గారం మండల జడ్పిటిసి బాధినేని రాజేంధర్, కౌన్సిలర్ అల్లె గంగసాగర్, నాయకులు దాసరి ప్రవీణ్, చెని నగేష్, అజ్జు, ఆడెపు సత్యం, అనిల్, షెరీఫ్, సమ్మి, మొహ్మమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్యాకేజీ-9 పనులు డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలి





మొదటి పేజీ తరువాయి...

గురువారం కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మల్కపేట రిజర్వాయర్ బండ్-4,బండ్-5 నిర్మాణం పనులతో పాటు ధర్మారం సమీపంలో నిర్మిస్తున్న టన్నెల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న ప్యాకేజీ-9 పనులను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు 24 గంటల పనులు చేస్తూ, డే అండ్ నైట్ పనులు చేయాలన్నారు.స్టేర్ కేసు, లిఫ్ట్ నిర్మాణంకు సంబంధించిన అసరమైనా సామాగ్రి రావడంతో పంప్‌హౌజ్,స్టేర్ లిఫ్ట్ పనులు వెంటనే పూర్తి అయ్యేలా పనులు చేపట్టాలన్నారు. సీపేజీ సమస్యలుంటే గుర్తించి, గ్రౌడింగ్ పూర్తి చేయాలన్నారు.కంట్రోల్ రూం నుంచి సబ్‌స్టేషన్ అనుసంధాన పనులను పూర్తి చేయాలన్నారు. అలాగే పంపులకు వైరింగ్ కనెక్షన్ పనులను పూర్తి చేయాలన్నారు. బండ్-4 వద్ద పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియకు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు,కాంట్రాక్టర్‌లు అందుబాటులో ఉంటూ పనుల్లో వేగం పెంచాలన్నారు. అనుకున్న గడువు కల్లా పనులు చేసేలా కష్టపడాలన్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతి పై సమీక్షిస్తానని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.ఆయన వెంట ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఉప కార్యనిర్వహక ఇంజనీరు సత్యనారాయణ, డీఈలు కిషోర్,వినోద్, శ్రీనివాస్, క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

## రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను వ్యాపారులు కొనాల్సిందే

- రైస్ మిల్లర్లతో సమావేశమైన జేసీ శ్యాం ప్రసాద్ లాల్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను వ్యాపారులు కొనాల్సిందేనని కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని రైస్ మిల్లర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను వ్యాపారులు తప్పక కొనాలని, రైతులను ఎవరు ఇబ్బంది పెట్టకూడదని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను వ్యాపారులు ఇబ్బంది పెట్టకుండా త్వరగా దిగుమతి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు భాస్కర్, జమ్మికుంట మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రాజమౌళి, జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి సేవలు భేష్

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ఏరియా ఆసుపత్రి అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిని గురువారం రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై ఆసుపత్రిలో తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ అందుతున్న సేవల పట్ల వైద్యాధికారులను అభినందించారు. ఏడాది క్రితం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బాధ్యతలు స్వీకరించారని, హరీష్‌రావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రంలోని ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా రోగుల సంఖ్య కూడా పెరిగిందని ఆయన వెల్లడించారు. సుమారు కోటి 36 లక్షల మంది ఓపి సేవలను ఏడాదిలో అందుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరిండెంట్లు డాక్టర్ రేగులపాటి మహేష్‌రావు, మురళీధర్‌రావు, వైద్యాధికారులు అనిల్ కుమార్, సంతోష్‌చారి, తిరుపతి, హెడ్ నర్స్ స్టెల్లా భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మకరంద్



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త:** జగిత్యాల రూరల్ మండల ప్రజా పరిషత్ మండలాన్ని ఆకస్మిక తనిఖీ చేసి,నేషనల్ పంచాయితీ అవార్డులకు సంబంధించి పంచాయితీ కార్యదర్శులతో కార్యాలయ సిబ్బందితో డాటా ఎంట్రీ వివరాలను ఇటీవలే నూతనంగా నియామకమైన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏం.మకరంద్ పరిశీలించారు.అనంతరం పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అదనపు కలెక్టర్ మకరంద్‌కు మర్యాదపూర్వకంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజేశ్వరి,జిల్లా పంచాయితీ అధికారి నరేష్,ఎంపీఓ రవిబాబు,పర్యవేక్షకులు గంగాధర్,డిపిఎం సాంబశివ,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన డి.వెంకట మాధవ రావు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** పెద్దపల్లి ఆర్డీఓగా నియమితులైన డి.వెంకట మాధవ రావు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను కలిసి, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. వెయిటింగ్‌లో ఉన్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డి.వెంకట మాధవ రావును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఈ నెల 6న ఉత్తర్వులు జారీ చేస్తూ పెద్దపల్లి ఆర్డీఓగా నియమించారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలిద్దాం

- చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మహిళ, శిశు సంక్షేమ శాఖ, ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ మానవ అక్రమ రవాణాపై అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో మహిళ, శిశు సంక్షేమ శాఖలోని చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, షీ టీం ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రీనివాస్ పాల్గొని సైబర్ సేఫ్టీ, యాంటి హ్యుమాన్ ట్రాఫికింగ్, వేధింపులు, బాల్యవివాహాలు, బాలకార్మిక సమస్యలు చట్టాలపై శిక్షణపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ సిడిపి ఓ. ఉమారాణి, ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది సురేష్, షీ టీం సిబ్బంది స్వప్న పాల్గొన్నారు.

